ANDHRA PRADESH EDITION FRIDAY 12 MAY 2023 CHAITHANYA RATHAM



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాష్ట్రంలో నేటి అన్నదాతల ఆక్రందన, రేపు పెను ఉప్పెన అవుతుంది. ఆ ఉప్పెనలో రైతు వ్యతిరేక ప్రభుత్వం కొట్టుకుపోతుంది. ప్రతిపక్షంలో వున్నప్పుడు రైతును ఆదుకోవటానికి రాకెట్ సైన్స్ చదవాలా అన్న జగన్, ఎక్కడ ముడుచుకుని కూర్చున్నాడు? 15 జిల్లాలలో పంట నష్టం జరిగితే ఒక్క రైతు దగ్గరకూ ఈ సీఎం ఎందుకు వెళ్లలేదు?

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## ఈ నెల 15న రాష్ట్రమంతా యువగళం పండుగ



15వ తేదీన వంద రోజులు పూర్తి చేసుకుంటున్న యువగళం

ఆదేరోజు 175 నియోజకవర్గాలలో పాదయాత్రలు

ప్రతి నియోజకవర్గంలోనూ కనీసం 3వేల మంది పాల్గొనేలా దిశానిర్దేశం

కనీసం 7 కిలోమీటర్లకు తగ్గకుండా పాదయాత్ర చేయాలని అధినాయకత్వ సూచన

మహానాడు ఏర్పాట్లకు నేడు భూమిపూజ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. రాయలసీమలో శ్రీకారం చుట్టిన పాద యాత్ర ఇప్పటికే మూడు ఉమ్మడి జిల్లా ల పరిధిలో 12వందలకు పైగా కిలో మీటర్ల దూరం పూర్తి చేసుకున్నది. ఈ నెల 15 వ తేదీనాటికి పాదయాత్ర వంద రోజులు పూర్తిచేసుకొనున్నది. నారా లోకేష్ తలపెట్టిన సుదీర్ఘ పాదయాత్రలో దీనిని ఒక మజిలీగా భావించవచ్చు. ఈ సందర్భాన్ని III లో

## ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలి: ఆలపాటి

సంపాదకీయం పేజీలో..



మీ సారు తడిసిన ధాన్యం కొనలేదు గానీ, నాకు సారీ చెప్పమన్నాడని చెప్పు!

# న్యాయం జరిగే వరకూ అండగా వుంటా

## రైతులతో చంద్రబాబు

న్యాయం ఎలా చేయాలో చూపిస్తా

రైతుల వద్దకు సీఎం ఎందుకు రారు?

ఎర్రిపప్పా అన్న మంత్రి నోరు మూయించటానికే పోరుబాట

నోరు మూయాల్సింది సిఎం, మంత్రులే

గతంలో తుఫాను వచ్చినప్పుడు రాజమండ్రిలో సచివాలయం పెట్టాను

రైతులతో చంద్రబాబు రచ్చబండ కార్యక్రమం



అకాల వర్షాల కారణంగా పంటంతా కోల్పోయిన రైతాంగానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాను. న్యాయం చేయమని చెప్పటమే కాదు. ఈ విధంగా చేయాలో చేసి చూపేందుకు నేనే వచ్చా. అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం లో గురువారం రాత్రి రైతులతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు ప్రశ్నలకు చంద్రబాబు సమాధానాలు చెప్పారు. రైతుల వద్దకు ముఖ్యమంత్రి ఎందుకు రావటం లేదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి ఎర్రి పప్పా, బుజ్జి నాన్నా అంటూ రైతుల్ని నోరు మూయాలని తిట్టారు. నోరు మూయాల్సింది ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యే లేనని చంద్రబాబు విమర్శించారు. రైతుల్ని నోరు మూయమన్న మంత్రి నోరు మూయించటానికే రైతు పోరుబాట తలపెట్టినట్టు చంద్రబాబు వెల్లడించారు. ప్రభుత్వ విధానాల కారణంగానే రైతులు నష్టపోయారని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల లో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఇప్పుడు నాకు అధికారం లేదు. నాకు అధికారం వుంటే మీరు పండించిన ధాన్యాన్ని ఇక్కడే కొనుగోలు చేసేవాడిని అని చంద్రబాబు చెప్పారు. రైతులందరికీ తక్షణమే నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టే వాడినన్నారు. విశాఖలో హుదూద్ వచ్చినప్పుడు అక్కడే పదిరోజులు వున్నాను. తిత్లీ తుఫాను సమయంలోనూ అందరూ IV లో

# ప్రతి నియోజకవర్గంలో బిసి రెసిడెన్షియల్ కళాశాల

## నారా లోకేష్ వెల్లడి

జగన్ రద్దుచేసిన బిసి సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

బిసిలకు రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తెస్తాం

బిసిలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిద్దుతాం

బిసిలతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్



టిడిపి హయాంలో నియోజకవర్గానికి ఒక బిసి రెసిడెన్షియల్ కళాశాల ఉండాలి అని పనులు ప్రారంభించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గంలో బిసి రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం తంగడంచలో బిసిలతో లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో బిసి కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారు. ఒక్కరికి కూడా రుణం ఇవ్వలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిలు పది మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. టిడిపి హయాంలో ప్రతి నియోజకవర్గం లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు 30 శాతం రిజర్వేషన్లు కల్పించాం. గెలవక పోయినా నందికొట్కూరు లో జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మెగా సీడ్ పార్క్ ఏర్పాటు చేశాం. ఇప్పుడు వైసిపి ఆ రెండు ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు. బిసిలకు పుట్టినిల్లు టిడిపి. బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది టిడిపి వలనే. బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది టిడిపి. 10 శాతం రిజర్వేషన్లు కట్ చేసింది జగన్. 16 వేల మంది బిసిలు పదవులు కోల్పోయారు. జగన్ అధికారంలోకి వచ్చాక 26 వేల మంది బిసిల పై అక్రమ కేసులు పెట్టారు. కుర్చీ, టేబుల్స్ లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేశాడు జగన్. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిల భద్రత కోసం బిసి రక్షణ చట్టం తీసుకొస్తాం. న్యాయ పోరాటం కోసం ఆర్థిక సాయం అందిస్తాం. వైసిపి రద్దు చేసిన రిజర్వేషన్లు టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పునరుద్దరిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది ఆదరణ పథకం ద్వారా పనిముట్లు ఇస్తామని లోకేష్ వెల్లడించారు.

**రద్దుచేసిన బిసి సంక్షేమ పథకాలు పునరుద్ధరిస్తాం**

బీసీ హాస్టళ్లు జగన్ పాలనలో నిర్వీర్యం అయ్యాయి. కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. బీసీ విద్యార్థుల చదువు కోసం ఏర్పాటు చేసిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం, విదేశీ విద్య పథకం, ఫీజ్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేశారు. వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన అన్ని బిసి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. బోయ, వాల్మీకిలను ఎస్టీల్లో చేరుస్తామని జగన్ మోసం చేశారు. నాలుగేళ్లు పడుకొని కేవలం ఎన్నికల స్టంట్ కోసం మళ్లీ కొత్త తీర్మానం చేసి కేవలం 4 జిల్లా ల్లో ఉన్న బోయ, వాల్మీకి లను ఎస్టీల్లో చేర్చాలని తీర్మానం చేసాడు. టిడిపి హయంలోనే తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. కేంద్రం అడిగిన ప్రశ్నలకి సమాధానాలు కూడా ఇచ్చాం. ఇప్పుడు జగన్ మరో సారి తీర్మానం III లో

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజలకు కష్టాలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందే. ఇందుకు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం రాష్ట్ర భవిష్యతు కోసం పాటుపడాలి - నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ ఉప ముఖ్యమంత్రి



తెలుగుదేశం పార్టీ శతజయంతి ఉత్సవాలలో భాగంగా తెలుగుదేశం విశాఖ తూర్పు నియోజకవర్గ లెజెండ్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మినీ మహానాడు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమురి గోవింద్, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలారావు, తూర్పు ఐటీడిపి ఇంచార్జీ బాదరు బాలరాజు, విశాఖ పార్లమెంట్ యువత కార్యదర్శి ఫణీంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 27,28,29 వ తేదిన మహానాడు రాజమండ్రిలో వుంటుందని చెప్పారు.



ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలం, పొట్లమర్రి గ్రామంలో స్థానిక వైకాపా నాయకుడు హనుమంత రెడ్డి ఇంటి దారి కోసం రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకుని గ్రామంలో తెదేపా, వైకాపాకి చెందిన బిసి, దళితుల ఇళ్ల స్థలాలను, ఇళ్లను తొలగించిన సంఘటనపై, బాధిత దళిత, బీసీ కుటుంబాలకు అండగా ధర్మవరం ఆర్డీఓని కలిసి సమస్యను పరిష్కరించమని కోరిన పరిటాల శ్రీరామ్

## యువగళంకు సంఘీభావంగా 15న పార్టీ శ్రేణుల పాదయాత్రలు

అడ్డంకులు అధిగమిస్తూ, విశేష ప్రజాధరణతో ముందుకు సాగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 15వ తేదీన 100 రోజుల మైలురాయి చేరనుంది. ఈ సందర్భంగా అదే రోజున టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సంఘీభావంగా పాదయాత్రలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గంలో 3 వేల మంది పార్టీ శ్రేణులతో 7 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించనున్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారి వారి నియోజకవర్గాలలో జరిగే సంఘీభావ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జాతీయ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# ఎన్ఆర్ఐ టిడిపి ద్వారా 10 మందికి గల్ఫ్‌లో ఉద్యోగాలు

### జాబ్ ఆఫర్ లెటర్స్ అందచేసిన అచ్చెన్నాయుడు



తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం అయిన ఎన్ఆర్ఐ టీడిపి అధ్వర్యంలోని ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందిన విద్యార్థులకు గల్ఫ్‌లో ఉద్యోగాలు లభించాయి. సాధారణ డిప్లొమా, ఐటిఐ అర్హతతోనే ఎలక్ట్రీషియన్ కోర్సులో 45 రోజుల శిక్షణ అనంతరం వీరు ఈ ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నాడిక్కడ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె అచ్చెన్నాయుడు ఉద్యోగాలు లభించిన, శిక్షణ పొందిన ఎనిమిది మంది విద్యార్థులకు నియామక, శిక్షణాంతర పత్రాలు అందజేశారు. అదే విధంగా మరో 10 మంది విద్యార్థులు కూడా టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ లోనే శిక్షణ పొందిన అనంతరం మంగళగిరిలోని వే వన్-సి అనే సర్వీసు సెంటర్ లో ఉద్యోగాలు పొందారు. వారు కూడా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విద్యార్థులను అభినందించారు. తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో శిక్షణ పొంది ఉద్యోగాలు పొందటం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులు మరింత మందికి తోడ్పాటును అందించాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉద్యోగావకాశాలు పొందటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఉచితంగా శిక్షణ పొందే అవకాశం కల్పించిన తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎన్ఆర్ఐ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ వేమూరు రవికుమార్ లకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ పెంద్యాల యామిని, ట్రైనర్లు అధికారి, ఉమామహేశ్వరి, అడ్మినిస్ట్రేషన్ విభాగం డివి రావు, హిమజ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాలు, వాలంటర్లను సర్పంచుల ఆధీనంలో పనిచేయించాలి: వై.వి.బి. డిమాండ్

ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్‌ల ఆధ్వర్యంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సదస్సు శ్రీకాకుళం టౌన్ లోని హోటల్ గ్రాండ్ (రామలక్ష్మణ జంక్షన్) మీటింగ్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వాలంటీర్లను పంచాయతీలలో విలీనం చేసి, సర్పంచుల ఆధీనంలో పనిచేయించాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా నిరంకుశ పాలనను కొనసాగిస్తుందని, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మా సర్పంచ్లకు పోటీగా వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి సర్పంచ్లను నిధులు, విధులు, అధికారాలు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందన్నారు.

లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర



ప్రభుత్వం మా సర్పంచులను పూర్తిగా నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందని, మా నిధులు మా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా గొండు శంకర్రావుని, పంచాయతీరాజ్ ఛాంబర్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షునిగా భానోజి నాయుడుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మే 18న చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నియోజకవర్గంలో మే 18న చంద్రబాబు పర్యటన జరగబోయే ప్రాంతాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపు కోట నియోజకవర్గంలో బహిరంగ సభా ప్రాంగణం యొక్క స్థలము, రోడ్ షో రూట్ మ్యాప్, ట్రాఫిక్, పోలీస్ భద్రతా నియంత్రణా చర్యలు వంటి వివిధ అంశాల మీద సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటీ పర్యవేక్షకులతో పాటుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాబిన్ శర్మ టీమ్, వసంత విహార్ అధినేత వల్లూరి జయప్రకాష్ బాబు, టీడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), పొట్నూరు వెంకట రత్నాజీ, గొంప పోతు నాయుడు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, చెక్కా కిరణ్ కుమార్, అనకాపల్లి చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అకాల వర్షాలు కారణంగా పంట నష్టాపోయిన రైతులను తక్షణమే ఆదుకోని, ధాన్యానికి మద్దతు ధర చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

– కొల్లు రవీంద్ర, మాజీ ముఖ్యమంత్రి



## ధాన్యానికి మద్దతు ధర చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



అకాల వర్షాలు కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి, తక్షణం డబ్బు చెల్లించాలి,అకాల వర్షాల వలన దెబ్బతిన్న వరి పంట కు ఎకరాకు రూ.25,000/- నష్ట పరిహారం చెల్లించాలి, ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా మద్దతు ధర చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో వినతిపత్రం అందచేసిన మాజీమంత్రివర్యులు పితాని సత్యనారాయణ, పీతల సుజాత, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామనాయుడు, పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు సీతామహాలక్ష్మీ, ఉండి ఎమ్మెల్యే రామరాజు, ఎమ్మెల్సీ అంగర రాంబాబు, మాజీ ఎమ్మెల్యే శివరామరాజు, తెలుగు రైతు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు పాతూరు రాంప్రసాద్ చౌదరి, ప్రధానకార్యదర్శి తమ్మినేని నాగేశ్వరరావు, జిల్లా తెలుగు రైతు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి: గొల్లపల్లి



వైసిపి ప్రభుత్వంలో రైతుకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇచార్జి గొల్లపల్లి సూర్యారావుతో బాటు కోనసీమ జిల్లా టీడీపీ నాయకులు శాసన సభ్యులు వేగుళ్ల నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు, గంటి హరీష్ మాధుర్, ఆకుల రామకృష్ణ, మెట్ల రామణబాబు, మట్టా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో రైతులు సర్వనాశనం అయిపోయారని, దీనికి కారణాలు ప్రభుత్వ వైఫల్యాలు అనేకం ఉన్నాయని, సమయానికి సంచులు అందజేయకపోవటం, సమయానికి రైతుల తరపున ఇన్సూరెన్స్ ఇవ్వకపోవడం, గిట్టుబాటు ధర చెల్లించకపోవటం రైతుని అన్నీ విధాల ఈ వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల సాయిబాబు, కసుకుర్తి త్రినాధస్వామి, మెరుగుముప్పల సత్యవరప్రసాద్, కడలి ఏడుకొండలు, పితాని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంట మునిగింది పరిహారమంటూ టిడిపి నిరసన



పంట మునిగింది పరిహారం ఇవ్వమని కోరుతూ డా.బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అధ్వర్యంలో కోనసీమ జిల్లా పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, ఇంచార్జ్లు నిరసన తెలియజేశారు. అనంతరం రెడ్డి అనంతకుమారి మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని, తడిసిన, మొలకెత్తిన రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రైతులకు మద్దతు ధర కల్పించాలని, ఎకరాకు నష్టపరిహారం 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ రంగుమారిన ధాన్యాన్ని 75 కేజీల బస్తాన్ని 800 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి కలెక్టర్‌ని ఒకటే కోరుతున్నాం రైతులకు మద్దతు యిచ్చి ఆదుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అన్ని సమస్యల పరిష్కారం టీడీపీతోనే సాధ్యం: పులివర్తి నాని



చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికి అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడొద్దని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి పంచాయితీ, ఎస్సీ కాలనీలో జరిగిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 26వ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పట్టారు.

అన్ని సమస్యల పరిష్కారం టీడీపీతోనే సాధ్యం..!!

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని పులివర్తి నాని అన్నారు. జగన్ ప్రభుత్వం ఎన్నికల ముందు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను, లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేయడంతో పేద, బడుగు, బలహీన వర్గాల వారు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని,తగిన పరిహారం అందించాలంటూ రైతులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు కలిసి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.



వజ్రపుకొత్తూరు మండలం, పూండిలో టిడిపి నాయకులు జీడికి మద్దతు ధర కల్పించాలని ఉద్దానం ప్రాంతంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 80 కేజీల బస్తాకు గరిష్టంగా రూ.16వేలుగా నిర్ణయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



అకాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులుకు ప్రభుత్వం సహాయం చేయడంలో నిర్లక్ష్య ధోరణితో అధికారులు రైతుల పట్ల వ్యవహరిస్తున్నారని రైతు పడుతున్న అనేక సమస్యలు మీద తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తున్నా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఇన్చార్జులు టిడిపి నాయకులు

## ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి: తిప్పేస్వామి



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుడిబండ మండల కేంద్రం మాజీ ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ అడ్వొకేట్ శివకుమార్ గారి ఇంటి ఆవరణలో జరిగిన తెదేపా విస్తృత సమావేశంలో ఈ నెల 17న బుధవారం సాయంత్రం 4 నాలుగు గంటలకు మడకశిర యాదవ కళ్యాణ మంటపంలో జరగబోయే జిల్లా స్థాయి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా అంగరంగ వైభవంగా కనీవిని ఎరగని విదంగా ఘనంగా నిర్వహించాలని అదేవిధంగా గుడిబండ మండలం లోని అన్నీ పంచాయతీల నలుమూలల నుండి వేలాది సంఖ్యలో తరలి రావాలని మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"జగన్మోహన్‌రెడ్డికి అభివృద్ధి గురించి ఆలోచన లేదు. కక్షపూరితమైన ఆలోచనలతో ఆయన మైండ్ నిండిపోయింది. జగన్మోహన్‌రెడ్డి చుట్టూ ఉండే వారు కూడా ఆయనుకు ఏమి చేస్తే ఆనందమో తెలుసుకొని ఆ పనులే చేస్తున్నారు."

– గద్దె రామమోహన్, ఎమ్మెల్యే

# మిల్లర్లను దళారులుగా చేసి రైతులను దోచేస్తున్న ప్రభుత్వం



అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, వారికి తగిన పరిహారం ఇవ్వాలని కోరుతూ గురువారం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, పామర్రు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వర్ల కుమార్‌రాజా, పెడన నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబుకి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను పట్టించుకోవటానికి జగన్మోహన్‌రెడ్డికి, మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు తీరక లేకపోయిందని ఏద్దేవా చేశారు. చంద్రబాబు ముంపు ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా నిలిచారని. దీంతో జగన్మోహన్‌రెడ్డి భయపడి ఆగమేఘాలపై పలుచోట్ల ధాన్యం సేకరించినప్పటికీ ఇంకా 40 నుంచి 50 శాతం పంట కల్లాలోని ఉందని, రైతులు వద్ద ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతును ఎర్రిపప్ప అని దుర్భాషలాడిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రామకృష్ణ, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, జిల్లా రైతు అధ్యక్షులు గోవు సత్యనారాయణ, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరు పల్లి గణేష్,మచిలీపట్నం మాజీ మున్సిపల్ ఛైర్మన్ బాబా ప్రసాద్, ,పార్లమెంటరీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్,జిల్లా రైతు ఉపాధ్యక్షులు ముల్లపూడి రమేష్, జిల్లా రైతు నాయకులు ముప్ప వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు చాట్ల రమేష్, జిల్లా రైతు కార్యనిర్వా కార్యదర్శి పామర్తి భాస్కర్, జిల్లా రైతు కార్యదర్శి భూషణ బోయిన జగన్మోహన్ రావు, జిల్లా రైతు కార్యదర్శి ఆర్నేపల్లి పాండు, నియోజకవర్గం రైతు అధ్యక్షులు కూనవు రెడ్డి పెద్దిరాజులు, టౌన్ ప్రెసిడెంట్ ఇలియాస్ పాషా,రైతు నాయకులు పామర్తి విజయ శేఖర్, వీరంకి వెంకటేశ్వర్లు, కేదార పల్లి శ్రీను, పెదపూడి ఆనంద్, పానుగంటి సందీప్, పరణం సూరిబాబు, గుడిసె ధనసే రామ్ మూర్తి, కంటమనేని మురళి, సమ్మెట ఈశ్వరరావు, బడిగా బసవశంకర్, కావవరపు రాఘవేంద్రరావు, మచిలీపట్నం నియోజవర్గ బిసి అధ్యక్షులు గోకుల శివ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని టిడిపి ర్యాలీ

అచ్చంపేట మండలంలోని కోనూరులో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని, ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని కోరుతూ గురువారం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక వాటర్ ప్లాంట్ నుండి ఇసుక రీచ్‌ల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక మాఫియా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా త్రవ్వకాలు చేస్తున్నారని, ఇసుక రీచ్‌ల వద్ద అనుమతులు లేని రోడ్లను నిలుపుదల చేయాలని, ఇసుక కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో పోలీసులకు నాయకులకు మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, వర్ల వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, గోళ్ళమూడి పూర్ణచంద్రరావు, గులేటి యెహెూషువ, ఏసుబాల, చిలక కృష్ణారావు, చిద్దెల రాజేష్, ఆటో శీను, బోడిపూడి బాబి, వాసిరెడ్డి ఢిల్లీ, నడకుదురు నరసింహారావు, చవా గోపి, కుంటా గంగాధర్ టీడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కోసం మళ్లీ చంద్రన్నని సీఎంని చేద్దాం



యువతకు మంచి భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వచ్చే ఎన్నికల్లో టీడిపి ఓట్లు వేసి చంద్రబాబుని సీఎంని చేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్ పరిధిలో పచ్చమేడ వీధి, వల్లూరువారి వీధిలో జరిగిన 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి పజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పది మందికి ఉపాధి చూపించే వారికి కూడా ఉపాధి లేక జీవనోపాధికి అల్లాడే పరిస్థితులు వచ్చాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. జగన్‌కి మైండ్ మొత్తం కక్షపూరితమైన ఆలోచనలతో నిండిపోయిందని, టీడీపీ నేత పట్టాభిని కొడితే జగన్మోహన్‌రెడ్డి ఆనంద పడతాడని తెలిసి ఆయనపై వైఎస్సార్సీపీ నాయకులు దాడికి పాల్పడ్డారని చెప్పారు. బి.సి నాయకులు మండల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ హయాంలో ప్రజా సమస్యలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు వేములపల్లి రంగారావు, గొరిపర్తి నామేశ్వరరావు, గోగుల రమేష్, కొర్రా అప్పన్న, కేశనం భావన్నారాయణ, గుండు శ్రీను, వెన్నా శంకర్, మహమ్మద్ హాజీ, రాజమహంతి రమాదేవి, పైడి ఈశ్వరరావు, అల్లబాని వేణు, వల్లూరు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

పెడన నియోజవర్గంలోని గురివింద గుంట గ్రామంలో గురువారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజవర్గ టిడిపి ఇన్‌చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెడన జడ్పీటిసి అజా వెంకట్ నగేష్, పార్టీ అధ్యక్షుడు శలపాటి వీరప్రశాధ్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ ప్రసాద్, ఉన్నిడిసెట్టి శ్రీరామమూర్తి, కాగిత వాసు, కట్టా సతీష్, జుట్టు వాసు, బోల్లా నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 'యువగళం' దిగ్విజయంగా సాగాలని పూజలు

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకం లేకుండా సాగాలని కోరుతూ తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి శావల దేవదత్ గురువారం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ, మోటర్లకు మీటర్లు బిగించి, గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన సబ్సిడీలను ఎత్తి వేసి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోంది. - అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే

## రైతులను తక్షణమే ఆదుకోవాలంటూ జేసికి వినతి



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వం తరఫున వారికి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీధర్‌ని కలిసి వినతిపత్రం అందజేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. బాధలో ఉన్న రైతులను ఎర్రి పప్ప అని గౌరవం లేకుండా దుర్భాషలాడిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తక్షణమే వారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని నరేంద్ర వర్మ డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి మీ ఎమ్మెల్యే చేసే అవినీతి బయట పెట్టగలరా?: మాలేపాటి



కావలి రూరల్ మండలం, రుద్రకోట పంచాయతీలో కావలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ, రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భర్త మరణించి 10 సంవత్సరాలు అయినా ఇప్పటికీ పెన్షన్ రావటం లేదని అక్కడి మహిళ వాపోయారు. అక్కడి స్థానికులు వైసిపి నాయకుల బెదిరింపులకు భయాందోళనలకు గురై ఉన్నారని, వారందరికీ ఇంచార్జ్ సుబ్బానాయుడు ధైర్యం చెబుతూ త్వరలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానుందని మీ కష్టాలను తీర్చే సమయం ఆసన్నమైందని ధైర్యం చెప్పారు.

## ఘనంగా అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలు



నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకులకు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చేజర్ల వేంకటేశ్వర రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి, అజీజ్‌లను భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం అబ్దుల్ అజీజ్‌కు తెలుగు మహిళలు హారతులు పట్టారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్య సుప్రభాత సేవ చదివే వేదపండితులు, ఫాదర్ జోసెఫ్ మరియు ఆయన బృందం, ముస్లిం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నూరు కేజీల కేక్ ను కట్ చేసి అబ్దుల్ అజీజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారని సర్వ మతాల నుంచి మత పెద్దలు వచ్చి ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వదించారని తెలిపారు.

## కమీషన్లకు కక్కుర్తితో పోలవరాన్ని బలి చేస్తున్న జగన్: అనగాని



వడ్డించేవాడు మన వాడైనప్పుడు ఏ బంతిలో కూర్చున్నా పర్వాలేదనే సామెత జగన్ రెడ్డి, మేఘా కంపెనీలకే సరిపోతుంది. 4 ఏళ్లల్లో 4 శాతం పనులు కూడా పూర్తి చేయని మేఘా కంపెనీకే తిరిగి పోలవరంలో డయాఫ్రం వాల్ పనులు కట్టబెట్టడం దేనికి సంకేతమని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో మేఘా కంపెనీకి ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారు. జగన్ రెడ్డి చేతగానితనంతో, నిర్లక్ష్యవైఖరితో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ పనులకు నామమాత్రంగా టెండర్లు పిలిచి టెండర్ నిబంధనలకు ఉల్లంఘించి రూ.1615.75 కోట్ల పనులను మేఘా ఇంజినీరింగ్ కు దోచిపెడుతున్నారు. రూ.100 కోట్లు దాటిన ఏ కాంట్రాక్ట్ కైనా జుడిష్యియల్ ఎంక్వైరీ వేసిన తరువాతే ఆ పనులు చేపడతామని జగన్ ప్రమాణస్వీకారం రోజు చెప్పారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రాజెక్టులకు, ఎన్ని జుడిష్యియల్ ఎంక్వైరీ వేశారో చెప్పే దమ్ము జగన్‌కి ఉందా? రికార్డు స్థాయిలో 71 శాతం పనులు, 24 గంటల్లో, 32,350 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేసి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన నవయుగ కాంట్రాక్ట్ ను కక్షపూరితంగా తప్పించి మేఘా సంస్థకు పనులు అప్పగించి పోలవరాన్ని అటకెక్కించారు. 2019లో పోలవరం హెడ్ వర్క్స్ పనులను రూ.1,548.13 కోట్లకు మేఘా దక్కించుకొని సాధించిన ప్రగతి శూన్యం. ఇప్పుడు అదే సంస్థపై చర్యలు తీసుకోకుండా రూ.1,615.75 కోట్ల పనులు ఎలా అప్పగిస్తారు? మొత్తం మీద రూ.4,623 కోట్ల పనులు మేఘాకు అప్పగించడం పట్ల సర్వత్రా ఆశ్చర్యం కలుగుతుంది. ప్రాజెక్టు పూర్తి చేయడం మీద ధ్యాస పెట్టకుండా పోలవరాన్ని అడ్డుపెట్టుకొని ముడుపులు దండుకొనే పనిలో వైసీపీ నాయకులున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పనులు నిర్వహించిన కాంట్రాక్టర్లకు లక్షల కోట్ల బకాయిలు పెడుతున్న జగన్ రెడ్డి మేఘా వంటి సంస్థలకు మాత్రం ఆగమేఘాల మీద బిల్లులు ఎలా చెల్లిస్తుందన్నారు.

## ప్రజలెన్నుకున్న వ్యక్తిపై నేరస్తుడి పెత్తనమేంటి?: ఎంఎస్ రాజు

నందికొట్కూరు నియోజకవర్గం యువగళం క్యాంప్ సైట్ నుంచి మీడియాతో మాట్లాడుతూ యువగళం పాదయాత్ర నిన్నటి నుంచి నందికొట్కూరులో జరుగుతోంది. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిగా ప్రజలు యువగళం కార్యక్రమానికి తరలివస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు. ప్రజలు అనేక సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకెళ్తున్నారు. నందికొట్కూరు రిజర్వుడు నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో ఇక్కడ స్థానికంగా దళిత ఎమ్మెల్యే ఉన్నాడు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ కు యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు. మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. ఈ యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఎమ్మెల్యే ఆర్థర్ ను పర్యటనలకు పోకుండా అడ్డుకుంటున్నారు. మున్సిపల్, ఎమ్మార్వో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అనుచరులు ముఠాగా ఏర్పడి దందాలు చేస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్ జగనన్న ఇంటి పట్టాల పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చిన్న తరహా రైతులనుంచి ప్రభుత్వ భూములను ఐదారు లక్షలకు చౌకగా కొనుగోలు చేసి ఆ భూములను ప్రభుత్వానికి 60 లక్షలకు అమ్మి రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు. ఇవే కాకుండా ఇరిగేషన్ రిపేర్ల కోసం గ్రామాల్లో రైతుల నుంచి ఇతని ముఠా, అనుచరులు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇరిగేషన్ పూర్తి కావడానికి సహకరించకుండా అవినీతికి పాల్పడుతున్నారు. అనేక అక్రమాలకు పాల్పడుతున్న యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని శాప్ ఛైర్మన్‌గా చేశారు. తాలిబన్ల చేతిలో క్రీడా రంగాన్ని పెట్టినట్లుగా ఆంధ్రప్రదేశ్ శాప్ ని ఇతని చేతుల్లో పెట్టడం జరిగింది. ఓ యువనేత ఆకృత్యాలకు శాప్ అడ్డాగా మారిందని ప్రతి ఒక్కరు అంటున్నారు. ఈ యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి చెందిన ముఠా నాయకుల ఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయింది. క్రీడాకారుల అభివృద్ధికి పాటుపడాల్సిన శాప్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. సీఎం కంటే తనకే ఎక్కువ క్రేజ్ ఉందనే భ్రమలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వ్యవహరిస్తున్నాడు. ఈ ధైర్యంతో ఫ్యాక్షన్ తరహా కుట్రలకు తెగబడుతున్నారు. శాప్ నిధుల్ని స్వాహా చేస్తున్నారు. మాటల గారడీ తప్ప నాయకత్వ లక్షణాలు లేని యూట్యూబ్ స్టార్ తన అవినీతి, అక్రమాలు అన్నీ ఇన్నీ కావు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఒక సైకో, ఒక ఉన్మాది క్రీడలకు అండగా నిలవాల్సిన ఛైర్మన్ పదవిని బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి అంటగట్టడంతో అతనికి అనుకూలంగా పనిచేయని అధికారులపై దాడులు చేస్తున్నారు. శాప్ నిధులన్నీ వారి జేబుల్లోకి వెళ్తున్నాయి. ఒక క్రీడాకారిణిపై క్రిమినల్ కేసు ఉండగా.. ఈ విషయాన్ని దాచి ప్రభుత్వానికి తప్పు దోవ పట్టించారు. ఆ క్రీడాకారిణి నుండి సుమారు 30 లక్షల రూపాయలు వసూలు చేసి ఆమెకు ఉద్యోగం వేయించిన అవినీతి వీరుడు ఈ యూట్యూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి. బీఆర్ స్టేడియంలో క్రీడా పరికరాలు కొనుగోలు లో రూ. 5కోట్ల టెండర్ దక్కించుకున్నారు. నాణ్యత లేని, అరకొర సామాగ్రి సమాగ్రి చేసి రూ. 4 కట్లు స్వాహా చేసిన ఘనత బైరెడ్డి సిద్ధారెడ్డిది. ఈ విషయంలో శాప్ ఉన్నతాధికారి ఒకరు నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేయగా ఆ అధికారిపై దాడులు చేశారు. ఈ ప్రాంతంలో కర్నాటక మద్యం ఏరులై పారుతున్నా చర్యలు లేవని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు.



చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి, ఈ ప్రభుత్వంపై పోరాడటానికి యువత, మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి

- కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి

## వైసిపి దౌర్జన్యాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోం



ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలం, పోట్లమర్రి గ్రామంలో స్థానిక వైకాపా నాయకుడు హనుమంత రెడ్డి ఇంటి దారి కోసం రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకుని గ్రామంలో తెదేపా, వైకాపాకి చెందిన బిసి, దళితుల ఇళ్ల స్థలాలను, ఇళ్లను తొలగించే ప్రయత్నం చేయగా, బాధిత దళిత, బీసీ కుటుంబాలకు అండగా గ్రామానికి వెళ్లి వారి ఇళ్లకు హద్దులు ఏర్పాటు చేసి బండలు నాటించిన ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఈ సందర్భంగా వైసీపీ నాయకుల దౌర్జన్యానికి ఇలాంటి సంఘటనలు పరాకాష్ట అని తెలియజేస్తూ, వారు దౌర్జన్యాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోమన్నారు.

## వైసిపి ఎమ్మెల్యేలకు రైతుల గోడు కనిపించలేదా: మాదినేని



అనంతపురం జిల్లాలో 12 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను పరామర్శించే తీరిక కూడా లేదా అంటూ కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ జిల్లాలో వేరుశనగ, టమోటా, మొక్కజొన్న, మామిడి, పంటలన్నీ నష్టపోయి రైతులు ఆర్థికంగా చితికిపోయారన్నారు వారి గోడును ఇంతవరకు అధికార పార్టీ ఎమ్మెల్యే కానీ పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు.

## ఇల్లు ధ్వంసం చేసిన వారిపై తగిన చర్య తీసుకోవాలి



బద్వేలు మండలం చెన్నంపల్లె గ్రామంలో గత నెల 27న వైసిపి నేతలు ఇంటిపై దాడిచేసి ఇల్లు ధ్వంసం చేసిన కేసులో న్యాయం చేయాలని బాధిత మహిళ లక్ష్మి దేవి జిల్లా ఎస్పీ అంబురాజన్‌కు వినతి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, పార్లమెంట్ మహిళా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిలక్ష్మి, మార్తమ్మలతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిసిన లక్ష్మీదేవి సంఘటన జరిగి 12 రోజులు గడిచిన ఇప్పటివరకు న్యాయం చేయలేదని ఆవేదన చెందారు. దాడి చేసి ఎత్తుకెళ్లిన తన ఇంటి సామాన్లు, బీరువా, సర్టిఫికెట్ లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ధ్వంసం చేసిన ఇంటికి నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వాలపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరిన లక్ష్మీదేవి కోరారు.

# ఉన్నత చదువులకు అండగా ఉంటాం

- పది ఫలితాల్లో స్టేట్ 2 ర్యాంకర్‌ను సన్మానించిన అచ్చెన్నాయుడు -



ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో 596 మార్కులు సాధించిన జి.లక్ష్మీచేతనను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సన్మానించారు. ఈ మేరకు తల్లిదండ్రులు, స్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి టిడిపి కేంద్ర కార్యాలయంలో అచ్చెన్నాయుడుని కలిశారు. పేద కుటుంబంలో పుట్టినప్పటికీ చదువులపై మక్కువ ఏ స్థాయిలో ఉందో ఈ మార్కులు చూస్తేనే అర్థమవుతోందని, ఏం చదవాలి అనుకున్నా పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ చేతనను అచ్చెన్నాయుడు సన్మానించారు. ఉన్నత ప్రమాణాలు, మెరుగైన విద్యా బోధనతో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న వికాస్ విద్యా సంస్థల కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నరేగా ఫిర్యాదుల విభాగం కమిటీ సభ్యులు పోతుగంటి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే జగన్ రాజశ్యామల యజ్ఞం: మోహనకృష్ణ



యజ్ఞం అనే పవిత్ర కార్యక్రమాన్ని కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు అభాసుపాలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వ మానవాళి రక్షణతో పాటు, బుద్ధి, జ్ఞానం, అభివృద్ధికై రాజశ్యామల యజ్ఞాలు, యాగాలు చేయడం పురాణకాలం నుంచి అనుసరిస్తున్న ఆచారమని, అటువంటి ఆచారాన్ని తమ రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం దారుణమని మండిపడ్డారు. ఈ నెల 12 నుంచి 17 వరకు ఐదు రోజులపాటు విజయవాడలో నిర్వహించే ఈ యాగాలు, యజ్ఞాలు ప్రజల సంక్షేమం కోసమా? మీ రాజకీయ లబ్ధి కోసమే చెప్పాలని డిమాండ్ చేశారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రపంచాన్ని మూడు సంవత్సరాల పాటు అతలాకుతలం చేసిందని, దీంతో ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల మంది, రాష్ట్రంలో కొన్ని వేల మంది చనిపోయారు. ఈ సమయంలో ఒక్కసారికూడా గుళ్ళల్లో పూజలు, పునస్కారాలు చేయని జగన్ అండ్ కో రాజకీయ లబ్ధి కోసం నేడు పది కోట్లు పెట్టి ప్రజాధనంతో యజ్ఞాలు, యాగాలు చేయడం దుర్మార్గమన్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి చంద్రబాబునాయుడు సతీసమేతంగా వెళితే జగన్ ఒక్కరే వెళ్లారు. భార్యాసమేతంగా చేస్తేనే దానికి ఫలితం. ఒంటిమిట్టలో రాములవారి కల్యాణోత్సవంలో ఒక్కసారి కూడా జగన్ తన భార్యాసమేతంగా వెళ్లలేదు. ఎన్ని పూజలు, వ్రతాలు, నోములు చేసినా జగన్మోహన్ రెడ్డి పని అయిపోందని రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని మోహనకృష్ణ స్పష్టం చేశారు.

## జగన్‌రెడ్డి ప్రభుత్వంలో నానాటికి దిగజారుతున్న విద్యా ప్రమాణాలు: ధారు నాయక్



జగన్ పాలనలో గిరిజన బిడ్డలకు విద్య అందని ద్రాక్షగా మారిపోయిందని, ప్రాథమిక విద్యలో గిరిజన బిడ్డలు వెనుక బడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యా నిర్వాహక కార్యదర్శి ఎం. ధారునాయక్ మండిపడ్డారు. ఇటీవల విడుదలైన ఇంటర్, 10వ తరగతి, ఐఐటి మెయిన్స్ ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ గిరిజన విద్యార్థులు వెనబడ్డారనే విషయం స్పష్టం అవుతుందన్నారు. ఈ సంర్భంగా విలేఖర్ల సమావేశంలో దారు నాయక్ మాట్లాడుతూ ఐఐటీ మెయిన్స్ పరీక్షలో తెలంగాణ రాష్ట్రం నుంచి 414 మంది గిరిజన విద్యార్థులు అర్హత సాధిస్తే ఆంధ్రప్రదేశ్ నుంచి కేవలం 141 మంది మాత్రమే అర్హత సాధించారు. దీనికి ప్రధాన కారణం గిరిజన గురుకులాలకు శాశ్వత సెక్రటరినీ కూడ నియమించ లేని స్థితిలో జగన్ ప్రభుత్వం ఉండటమేనన్నారు. గిరిజన పాఠశాలల్లో నానాటికి విద్యాప్రమాణాలు దిగజారి పోతున్నా ఈ ప్రభుత్వం దున్నపోతుపై వర్షం పడినట్లుగానే వ్యవహరిస్తోంది. గురుకులాలలో 1800 టీచింగ్ స్టాఫ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టిడిపి హయాంలో 1100 టీచర్ పోస్టుల భర్తీకి అనుమతులు ఇచ్చినప్పటికీ వాటిని అమలు చేయలేదు" అని ధారు నాయక్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.



### దాహార్తి తీర్చే అమృత్ పదకాలపై ఎందుకీ చిన్న చూపు: దొమ్మలపాటి

సెల్ఫీ ఛాలెంజ్ లో బాగంగా శివ నగర్ లేఔట్ వద్ద తెలుగుదేశం పార్టీ హయాంలో శంకుస్థాపన జరిగి 4.13.14000 రూపాయల వ్యయంతో 90శాతం పనులు పూర్తి చేసి, మిగిలిన పది శాతం వైసీపీ ప్రభుత్వం, మదనపల్లి శాసనసభ్యులు నవాజ్ భాష పూర్తి చేసి ప్రజా శ్రేయస్సు కొరకు వినియోగించి మదనపల్లి ప్రజల దాహార్తి తీర్చాలని, మదనపల్లిలో వున్న అమృత్ పథకాల ఓవర్ హెడ్ ట్యాంకులు, నీటి శుద్ధి కేంద్రాలు ఉపయోగించుకుంటే నీటి ఎద్దడి నుండి మదనపల్లి పట్టణ ప్రజలను విముక్తులను చేయచ్చు అని నవాజ్ భాషకి మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి దొమ్మలపాటి రమేష్ ఛాలెంజ్ చేశారు.

చైతన్యరథం

# నందికొట్కూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా యువగళం

- 96వరోజు పాదయాత్రలో అడుగడుగునా నీరాజనాలు
- దారిపొడవున ఆత్మీయ స్వాగతం... వినతుల వెల్లువ



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 96వరోజు నందికొట్కూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. దారిపొడవునా వివిధ గ్రామాల ప్రజలకు యువనేతకు స్వాగతం పలికి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. నందికొట్కూరు శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర తార్టూరు, మండ్లెం, తంగడంచ, జూపాడు బంగ్లా, తాటిపాడు, తరిగొప్పుల క్రాస్ మీదుగా బన్నూరు చేరుకుంది. మండ్లెం గ్రామంలో సాగునీటి కోసం జలదీక్ష చేస్తున్న గ్రామ రైతులకు యువనేత సంఘీభావం తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మండ్లెం ప్రాంతంలో ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటుచేసి, సాగునీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం తంగడంచ వద్ద భోజన విరామ సమయంలో బిసిలతో సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. తంగడంచ వద్ద గత ప్రభుత్వ హయాంలో భూములు కేటాయించిన జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టు వద్ద సెల్ఫీ దిగిన లోకేష్... వేలాదిమందికి ఉపాధి కల్పించే ఆ ప్రాజెక్టు జగన్ రెడ్డి ప్రభుత్వ ప్రోత్సాహం లేక వెళ్లిపోయిందని చెప్పారు. పాదయాత్ర దారిలో యాదవులు, రైతులు, బిసిలు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు.

## విధ్వంసక పాలనకు సజీవసాక్షి జైన్ ఇరిగేషన్



తంగెడంచ వద్ద నిలిచిపోయిన జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టు వద్ద సెల్ఫీ దిగిన లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. విధ్వంసక పాలకుడు జగన్ వినాశక చర్యలకు ప్రత్యక్షసాక్షి నందికొట్కూరు నియోజకవర్గం తంగెడంచలో నిలచిపోయిన జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టు. రైతులకు అధునాతన వ్యవసాయ పరికరాలు అందించడంతోపాటు కరువు సీమలో యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో చంద్రబాబు గారి ఆహ్వానం మేరకు అప్పట్లో స్వర్గీయ భవర్ లాల్ జైన్ తంగెడంచలో ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకు వచ్చారు. గత ప్రభుత్వంలో ఇందుకోసం 623ఎకరాల భూమి కూడా కేటాయించారు. అనుకున్న ప్రకారం ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర రైతాంగం జీవన స్థితిగతులు మారిపోయేవి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సహకారం లేకపోవడంతో జైన్ ప్రాజెక్టు నిలచిపోయింది. సైకో సిఎం వికృత పాలనకు ఇదొక ఉదాహరణ మాత్రమేనని లోకేష్ వ్యాఖ్యానించారు.





















చైతన్యరథం

# ఏడాదిలోగా మండ్లెమ్ ప్రాంతంలో ఎత్తిపోతల పధకం

## నారా లోకేష్ హామీ

వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించండి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఏడాదిలో మండ్లెం ప్రాంతంలో ఎత్తిపోతల పథకం ఏర్పాటుచేసి సాగునీటి సమస్య పరిష్కరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా తమ పొలాలకు సాగునీరు అందించాలని మండ్లెం గ్రామరైతులు చేస్తున్న జలదీక్షకు యువనేత లోకేష్ గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యను తెలియజేస్తూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సర్వస్వం కోల్పోయిన మేం మెట్టభూములు సాగు చేసుకుంటున్నాం. రాయలసీమలోని ఎగువ భాగం, ఆంధ్రతీర ప్రాంత ప్రజలకోసం పొలాలు త్యాగంచేసిన మేం అన్యాయానికి గురయ్యాం. మండ్లెం, తంగెడంచ, భాస్కరాపురం గ్రామాల్లో 5వేల ఎకరాలకు గత 40ఏళ్లుగా సాగునీరు లేక మా ప్రాంతం ఎడారిగా మారింది. పొలాలకు సాగునీరు లేక రైతులు, రైతుకూలీలు పొట్టకూటి కోసం వలసలు వెళ్తున్నాం. వలస బతుకులతో మా పిల్లల విద్య



ఆరోగ్యం దెబ్బతింది. నిరక్షరాస్యత పెరిగిపోయింది. మా గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల పొలాలే అధికంగా ఉన్నాయి. వర్షాలపైనే ఆధారపడటంతో ఏడాదిలో ఒక పంట కూడా సరిగా పండటంలేదు. సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోయి కొందరు రైతులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. సమస్య పరిష్కరిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ముఖం చాటేశారు. మా ప్రాంతంలో ప్రత్యేక ఎత్తిపోతల పథకం ఏర్పాటుచేసి ఆదుకోవాలి. మా గ్రామానికి సాగునీరు అందించేందుకు మీవంతు సహకారం అందించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కృష్ణానది చెంతనే ఉన్నా మండ్లెం ప్రాంత పొలాలకు సాగునీరు ఇవ్వకపోవడం అన్యాయం. కరువుకోరల్లో చిక్కుకున్న రాయలసీమ రైతాంగంపై కనీస కనికరం లేని కలినాత్ముడు జగన్మోహన్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డి నిర్వాకం కారణంగా రైతుల ఆత్మహత్యల్లో ఏపి జాతీయస్థాయిలో 3వస్థానం, అప్పుల్లో మొదటిస్థానానికి చేరుకుంది. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 3వేలమందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్ పాలనలో సీమప్రజలు వలసలు వెళ్లిన పరిస్థితి రావడం శోచనీయం. గత టిడిపి ప్రభుత్వం సీమ ప్రాజెక్టుల కోసం రూ.11.700 కోట్లు ఖర్చుచేశాం అని లోకేష వారికి వివరించారు.

# పెళ్లికానుకలు పునరుద్ధరిస్తాం

## నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో మాదిరి పెళ్లికానుకలను పునరుద్దరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నందికొట్కూరు నియోజకవర్గం, మండ్లెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. మండ్లెం, తంగడంచ గ్రామ పొలిమేరల్లో 300 బావులు ఉన్నాయి. ఈ బావులను గతంలో ఎన్టీఆర్ తవ్వించారు. అప్పటి నుండి మేము ఒక పంట వేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. నాగటూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుండి మండ్లెం గ్రామ చెరువులకు నీరు నింపాలి. రైతులకు 12 గంటలకు విద్యుత్ ఇవ్వాలి... కొత్త కనెక్షన్లు సత్వరమే ఇవ్వాలి. మా గ్రామంలో డి.ఫారం పట్టా పొలాలకు రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించాలి. మండ్లెం, తంగడంచ గ్రామాల్లోని పోరంబోకు పొలాలను రైతులకు పూర్తి హక్కు ఉండేలా పట్టా పుస్తకాలు అందించాలి. మండ్లెం గ్రామం నుండి లక్ష్మాపురం తారు రోడ్డు వేయాలి. మండ్లెం నుండి కొణిదెలకు మెటల్ రోడ్డు వేయాలి. చంద్రన్న పెళ్లి కానుకలు ఎస్సీలకు లక్షన్నర, బీసీ, మైనారిటీలకు లక్ష చొప్పున అందించాలి. మహిళలకు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు 75శాతం రాయితీ ఇవ్వాలి. డిగ్రీ చదివిన వారికి భృతి అందించాలి. ఎస్సీ వర్గీకరణ చేసి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టిన జగన్, రైతుల మోటార్లకు మీటర్ల పెట్టి ఉరితాడు బిగించాలని చూస్తున్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చాక రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి సాగు,తాగునీరు అందజేస్తాం. యేటా జాబ్ కేలండర్ విడుదల చేస్తానని చెప్పిన జగన్ మోసం చేయడంతో యువత పెడతారి పట్టే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే పలువురు గంజాయి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో అవకాశాలు మెరుగుపర్చి నిరుద్యోగాన్ని అరికడతాం. డి.ఫారం పట్టాలకు రిజిస్ట్రేషన్ అంశాన్ని..కర్నాటక రాష్ట్ర విధానాలను పరిశీలించి పరిష్కరిస్తాం. మహిళలకు ప్రోత్సాహకాలు ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. ఎస్సీల సామాజిక న్యాయానికి టిడిపి కట్టుబడి ఉంటుంది అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



# సబ్సిడీ డ్రిప్ పథకాన్ని పునరుద్ధరిస్తాం

## రాయలసీమ రైతాంగానికి నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే రాయలసీమ రైతాంగానికి గతంలో అమలుచేసిన సబ్సిడీ డ్రిప్ పథకాన్ని పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నందికొట్కూరు నియోజకవర్గం తాటిపాడు రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మొక్కజొన్న, ధాన్యం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. నకిలీవిత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి. అప్పులపాలై రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వం ఆదుకోవాలి. రైతులకు వడ్డీలేని రుణాలను అందించాలి. బ్యాంకులనుంచి రైతులపై వత్తిడి తగ్గించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వ్యవసాయంపై అవగాహన లేని జగన్ అన్నదాతలను నట్టేట ముంచాడు. జగన్ నిర్వాకం కారణంగా జాతీయస్థాయిలో రైతుల ఆత్మహత్యల్లో 3వస్థానం, అప్పుల్లో మొదటిస్థానానికి చేరుకుంది. టిడిపి హయాంలో రైతుల సగటు అప్పు రూ.70వేలు ఉంటే, ప్రస్తుతం 2.5లక్షలకు చేరింది. జగన్ పాలనలో నకిలీ విత్తనాల మాఫియా పేట్రేగి పోతోంది. టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతాం.అధికారంలోకి వచ్చాక ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడతాం. ఎపి సీడ్ కార్పొరేషన్ ద్వారా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తాం. మొక్కజొన్న, ధాన్యం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. పెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటి చేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నందికొట్కూరు నియోజకవర్గం బన్నూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో గ్రామంలో తాగు, సాగునీటితోపాటు ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉంది. రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి. మా గ్రామంలో వీధిదీపాలు సరిగా వెలగడంలేదు. మా గ్రామానికి ఆర్టీసి బస్ సౌకర్యం కల్పించాలి. డ్రైన్లు లేకపోవడంతో వర్షపునీరు రోడ్లపైకి వచ్చి అనారోగ్యానికి గురవుతున్నాం. డ్రైనేజీలు నిర్మించాలి. రైతులకు మేలైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. గ్రామ పంచాయితీల నిధులు రూ.8600కోట్ల రూపాయలను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. దీంతో పంచాయితీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా నిధుల్లేక ఇబ్బంది



పడుతున్నారు. సర్పంచ్ లు సొంత డబ్బులతో పనులుచేసి, బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బన్నూరు గ్రామానికి ఆర్టీసి బస్ సౌకర్యం కల్పిస్తాం. రైతులకు ఏపి సీడ్ కార్పొరేషన్ ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందజేస్తామని లోకేష హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి, సబ్సిడీ పరికరాలు అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం తరిగోపుల గ్రామస్తులు నారా లోకేష్ ను కలిసి వారి సమస్యలు విన్నవించారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, సామాజిక , ఆర్థిక రంగాల్లో దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు ఈ ప్రభుత్వం సహకారం లేదు. కార్పొరేషన్ ద్వారా నిధులు కూడా ఇవ్వడం లేదు. ఆదరణ ద్వారా పథకం ద్వారా కులవృత్తులను గత ప్రభుత్వం ప్రోత్సహించింది. కానీ ఈ ప్రభుత్వం పనిముట్లు అందించడం లేదు. గతంలో ఏర్పాటు చేసిన వీధిదీపాలు తప్ప కొత్తగా ఒక్క లైటు కూడా బిగించలేదు. పెద్ద చదువులు చదివిన వారు ఉద్యోగాల్లేక సతమతమవుతున్నారు. గతంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు బిసి యువతకు ఉపాధికి ఉపయోగపడ్డాయి. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు దారుణంగా ఉన్నాయి. బస్ సౌకర్యం లేదు. తరిగోపుల గ్రామంలో కెసీ కెనాల్ 106 కి.మీ వద్ద 100వ తూము గతంలో ఉంది. కెసీ కెనాల్ ఆధునీకరణలో ఈ తూము తీసేశారు. తూము లేకపోవడంతో మా గ్రామరైతులు ఇబ్బందిపడుతున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక తూము ఏర్పాటు చేయాలి. మా గ్రామ బీసీల సమస్యలను మీ ప్రభుత్వం రాగానే పరిష్కరిందాలి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బిసిలను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక బీసీ సబ్ ప్లాన్ రూ.75.760 కోట్లను పక్కదారి పట్టించింది. కుర్చీల్లేకుండా కులానికొక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ఈ నాలుగేళ్లలో ఒక్కరికి కూడా రుణం ఇవ్వలేదు. తంగడంచలో టిడిపి హయాంలో మంజూరుచేసిన సీడ్ పార్కు ఏర్పాటుచేసి ఉంటే, 30 వేల ఉద్యోగాలు ఇక్కడికి వచ్చేవి. జగన్ ప్రభుత్వం వచ్చాక సీడ్ పార్కు పనులు నిలిపేశారు. అధికారంలోకి వచ్చాక కేసీ కెనాల్ 106 కి.మీ వద్ద తొలగించిన 100వ తూమును ఏర్పాటు చేసి పంటలను రక్షిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# ఈ నెల 15న రాష్ట్రమంతా యువగళం పండుగ

(మొదటి పేజి తరువాయి)

పురస్కరించుకొని 15 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు ఒక భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలోనూ కనీసం 7 కిలోమీటర్లు పాదయాత్ర జరుపాలని టిడిపి అధినాయకత్వం నిర్ణయించింది. ప్రతి నియోజకవర్గంలోనూ కనీసం మూడు వేలమందికి తగ్గకుండా పాదయాత్రలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని టిడిపి అధినాయకత్వం సూచించింది. దేశంలోనే అతి పెద్ద పాదయాత్రగా చరిత్ర సృష్టించేందుకు సన్నద్ధం అవుతున్న నారా లోకేష్ కు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు సంఘీభావం తెలుపనున్నాయి. పాదయాత్ర ప్రారంభం అయిన జనవరి 27 వ తేదీన కుప్పంలో అన్ని నియోజకవర్గాల నాయకులు పాల్గొని నారా లోకేష్ కు సంఘీభావం తెలిపారు. అనంతరం వివిధ నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు, యువగళం పాదయాత్రలో పాల్గొంటున్నారు. అదే క్రమంలో ఈనెల 15 వ తేదీన 175 నియోజకవర్గాలలో ఒకేసారి ప్రతి చోటా కనీసం 3వేలమందికి తగ్గకుండా పాదయాత్ర తలపెట్టడం అసాధారణ విషయంగానే భావించవచ్చు. ఒక వైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల వేడుకలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 28 వ తేదీన ఎన్టీఆర్ జన్మదినం నాటికి వంద ప్రదేశాలలో శతదినోత్సవ వేడుకలు నిర్వహించే దిశగా కార్యాచరణ కొనసాగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ శతదినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అదేసమయంలో 27.28 తేదీలలో రాజమహేంద్రవరంలో మహానాడును భారీ ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు జరుపుతున్నారు. మహానాడు ఏర్పాట్లకు సంబంధించి వివిధ కమిటీల నియామక ప్రక్రియ కొనసాగుతున్నది. మహానాడు వేదిక, సభాప్రాంగణం కు సంబంధించిన భూమిపూజ 12 వ తేదీన నిర్వహించనున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సైతం నిత్యం ప్రజల మధ్యనే వుంటూ వారి సమస్యలపై పోరుబాట పట్టారు. ప్రస్తుతం రైతాంగ సమస్యలపై చంద్రబాబు పోరుబాట సాగిస్తున్నారు. 12వ తేదీన తణుకు పట్టణంలో చంద్రబాబు రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభకు పెద్ద ఎత్తున రైతులు స్వచ్ఛందంగా తరలివెళ్ళేందుకు సిద్ధంగా వున్నట్టు సమాచారం అందుతోంది. సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులతో పాటు రాజకీయాలతో నిమిత్తం లేకుండా రైతులు సైతం సన్నాహాలు జరుపుతున్నారు. ఊపిరి సలుపని కార్యక్రమాలతో చంద్రబాబు, నారా లోకేష్ లు పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపుతున్నారు.



# ప్రతి నియోజకవర్గంలో బిసి రెసిడెన్షియల్ కళాశాల

## నారా లోకేష్ వెల్లడి

(మొదటి పేజి తరువాయి)

చెయ్యడం బోయ, వాల్మీకిలను మోసం చెయ్యడమే. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బోయలు, వాల్మీకిలు ఏ వృత్తి చేసుకున్నా రుణాలు అందిస్తామని చెప్పారు. యాదవుల సంక్షేమానికి రూ.270 కోట్లు ఖర్చుచేశాం. పాడిపరిశ్రమను ప్రోత్సహించాం. మేత,దాణా, మందులు అన్ని సబ్సిడీ లో అందించాం . గొర్రెలు కొనడానికి సబ్సిడీ రుణాలు అందించాం. గోకులాలు ఏర్పాటు చేశాం. జగన్ అధికారంలోకి వచ్చాక గోపాల మిత్ర వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెలు, పశువులు కొనడానికి సబ్సిడీ రుణాలు అందిస్తాం. మందులు, దాణా, మేత, ఇన్సూరెన్స్ కల్పిస్తాం. గొర్రెలు పెంపకం కోసం బంజరు భూములు కూడా కేటాయిస్తామన్నారు.



### 217 జీఓతో మత్స్యకారుల పొట్టగొట్టారు

జీఓ 217 తీసుకొచ్చి, మత్స్యకారుల పొట్ట కొట్టాడు జగన్. ఎప్పటి నుండో మీకు హక్కున్న చెరువులను వైసిపి నాయకులు లాక్కున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 217 రద్దు చేసి మత్స్యకారులకు చెరువులు అప్పగిస్తామని లోకేష్ వెల్లడించారు. టిడిపి హయాంలో వేట విరామ సమయంలో పెన్షన్ ఇచ్చాం. బోటు, వలలు, ఇతర పరికరాలు కొనడానికి సబ్సిడీ రుణాలు అందించాం. బీసీ ఉపకులాల కు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చేందుకే టిడిపి లో సాధికార సమితిలు ఏర్పాటు చేశామని చెప్పారు. సొంత లిక్కర్ అమ్ముకోవడానికి జగన్ కల్లు గీత కార్మికులపై కక్ష కట్టాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నీరా కేఫ్ లు ప్రారంభిస్తాం. కల్లు గీత కు అవసరమైన పనిముట్లు అందజేస్తాం. మద్యం షాపుల్లో రిజర్వేషన్లు కల్పిస్తాం. తాటి చెట్ల పెంపకం కోసం ప్రోత్సాహం అందిస్తాం. టిడిపి హయాంలో బిసిలకు ముఖ్యమైన పదవులు ఆర్థిక శాఖ, టిటిడి, ఏపిఐఐసి, తుడా ఛైర్మన్ లాంటి ఎన్నో పదవులు ఇచ్చాం. జగన్ పాలనలో ముఖ్యమైన పదవుల్లో ఎవరు ఉన్నారో బిసిలు ఆలోచించాలి. బిసిల్లో ఉన్న ఉపకులాలకు దామాషా ప్రకారం నిధులు, రుణాలు, సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తామని తెలిపారు. బిసిల తరపున పోరాడిన టిడిపి నేతల పై అక్రమ కేసులు పెట్టారు. నీతి, నిజాయితీ, విలువలతో ఎదిగిన ఆదిరెడ్డి అప్పారావు, వాసులను ఈ ప్రభుత్వం అన్యాయంగా వేధించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వెయ్యలేదు అని జగన్ ఆదిరెడ్డి కుటుంబాన్ని వేధించింది వైసిపి ప్రభుత్వం. రజకలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా జగన్ నిలబెట్టుకోలేదు. రజకులకు ఎమ్మెల్సీ ఇచ్చింది టిడిపి. దోబి ఘాట్స్ ఏర్పాటు చేసింది టిడిపి. వాషింగ్ మెషిన్లు ఇచ్చింది టిడిపి. వైసిపి బాధితురాలు అయిన మునిరాజమ్మ కు ఐదు లక్షల రూపాయిలు సాయం అందించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రజక సామాజిక వర్గాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

**బిసిల సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

రాఘవ : బిసిలకు జగన్ ప్రభుత్వం నుండి ఎటువంటి రుణాలు అందడం లేదు. చిన్న మధ్యతరగతి పరిశ్రమలు ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందడం లేదు.పుల్లయ్య యాదవ్: గొర్రెల పెంపకం కోసం వైసిపి ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందడం లేదు.శ్రీనివాస్: కొత్త జీఓ లు తీసుకొచ్చి మత్స్యకారులను జగన్ వేధిస్తున్నాడు. 217 జీఓ రద్దు చెయ్యాలి. రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి.గురుమూర్తి: బీసీ జనగణన జరగాలి. దాని ప్రకారం నిధులు మంజూరు చెయ్యాలి.విజయ్: బీసీ సంక్షేమ హాస్టళ్ల లో కనీస మౌలిక వసతులు ఉండటం లేదు.శీనయ్య: జగన్ పాలనలో నాయి బ్రాహ్మణులు అనేక ఇబ్బందులు పడుతున్నాం. సంజీవ రాయుడు: బిపి మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చెయ్యాలి. రామకృష్ణ : బోయ లను ఎస్టీల్లో చేర్చాలి. బోయలకి కుల వృత్తి లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్నాం.లింగ మూర్తి: జగన్ పాలనలో కల్లు గీత కార్మికులను అనేక ఇబ్బందులు పెడుతున్నారు. రజకులకు జగన్ ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందడం లేదు. మమ్ములని ఎస్సీ ల్లో చేర్చాలి.

చైతన్యరథం

# న్యాయం జరిగే వరకూ అండగా వుంటా

(మొదటి పేజీ తరువాయి)

విరామం లేకుండా పనిచేశారని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం రైతుల పంట అంతా పొలాల్లోనే ఉన్నదన్నారు. పంటను ఎప్పుడు కొనుగోలు చేస్తారో సీఎం చెప్పారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఏమాత్రం వదలి పెట్టినా తప్పించుకుంటారు అని చంద్రబాబు రైతుల్ని హెచ్చరించారు.



### ఎన్నికలకు ముందు జగన్ రైతులకు చెప్పిందేంటి? ఇప్పుడు చేస్తోంది ఏంటి?

అని చంద్రబాబు ప్రశ్నించారు. ధాన్యం ఏమిల్లుకు వెళ్లాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. మొదట్లో మిల్లు ఆడించడానికి బస్తాకు కొంత మొత్తం తీసుకున్నారు. ఇప్పుడు లెక్కలో చూపకుండా అదనంగా తూకం వేయిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తుఫాను వచ్చిన సమయంలో రాజమండ్రిలో సచివాలయం పెట్టి సహాయ చర్యలు చేపట్టాను. నాయకుడు అంటే కష్టం వచ్చినప్పుడు నిలబడాలి అని వివరించారు. ఈ ప్రభుత్వం మన పంటలకు ఎందుకు బీమా కట్టలేదు. దీనికి సమాధానం లేదు.

దీంతో పరిహారం వచ్చే అవకాశం కూడా లేకుండా పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎందుకు రైతు వద్దకు రాలేదో చెప్పాలి. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఇప్పుడు ధాన్యం కొంటున్నామని కబుర్లు చెబుతున్నారు అని విమర్శించారు.

### సైకోలకు మందు నాదగ్గర వుంది

తాడేపల్లిలో ఒక పిచ్చోడు ఉన్నాడు. అతనొక సైకో. సైకో లకు మందు నా దగ్గర ఉంది. వాళ్లకు ట్రీట్మెంట్ చేసే బాధ్యత నాది. ఏడాదిలో టీడీపీ అధికారంలోకి వస్తుంది. అప్పుడు వైసీపీ నేతలు, సైకో ఎక్కడికి పోవాలో చూసుకోండి అని చంద్రబాబు హెచ్చరించారు. సీఎం ఇడుపుల పాయ పోతాడా? చంచల గూడ జైలుకు పోతాడా? చూడాలన్నారు. రైతును మోసం చేస్తే చర్యలు తీసుకుంటాం అని ప్రభుత్వం చెప్పింది. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. అదనంగా వసూలు చేస్తున్న 2 కేజీలు ఎవరి ఖాతాలో పోతుంది? తాడేపల్లి ప్యాలెస్ కే కదా? అని ప్రశ్నించారు. గతంలో రైతులు తమకు నచ్చిన మిల్లువద్దకు ధాన్యం తీసుకువెళ్లేవారు. కానీ ఇప్పుడు కొత్త విధానం వల్ల ప్రభుత్వం చెప్పిన మిల్లుకే ధాన్యం తోలాల్సి వస్తుంది. దీని వల్ల రవాణా భారం రైతులపై పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు చైతన్య వంతులు కావాలి. ఎకరాకు రూ.10 వేలు పోతుంది. ఈ డబ్బు అంతా ఎవరు తింటున్నారు. రైతులు నాశనం అవుతున్నాడు. జగన్ మాత్రం రైతుల దగ్గర కమీషన్లు తీసుకుని ఆనందంగా ఉన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో మళ్లీ రేపు జగన్ ఓట్లు కొంటాడు అని హెచ్చరించారు.

### హెూదా కోసమే విభేధించా

నాడు ప్రత్యేక హెూదా ఇవ్వలేదనే బిజెపితో విభేదించాను. హెూదా కోసం పోరాడాను. అసెంబ్లీలో అధికార పార్టీ ప్రతిపక్షానికి కనీసం మైక్ కూడా ఇవ్వడం లేదు. అందుకే దాన్ని కౌరవ సభ అని అన్నాను. బయటకు వచ్చాను. గౌరవ సభగా చేసే అసెంబ్లీకి అడుగు పెడతా అని చంద్రబాబు వెల్లడించారు. సైకో జగన్ ని చూసి ఊరికొక సైకో తయారయ్యారు. రాష్ట్రానికి విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ విధ్వంస పాలనతో జరిగిన నష్టమే ఎక్కువ. పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. అమరావతిని నిర్వీర్యం చేశారు. కౌలు రైతుల ఆత్మహ్యతల్లో ఏపీ  రెండో స్థానంలో ఉంది. దీనికి సీఎం సిగ్గుపడాలి అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలో ఒక రైతుపై  రూ. 75 వేలు తలసరి  అప్పుంటే మన రాష్ట్రంలో ఒక్కో రైతుపై  రూ.2.40 లక్షలు ఉంది. వైసీపీ ప్రభుత్వ విధానా  వల్ల రైతులు వ్యవసాయాన్ని వదిలేసే పరిస్థితి నెలకొందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతులు పొలాల్లోనే ధాన్యం ఆరబెట్టుకునేందుకు సిమెంట్ కాంక్రీట్ తో కల్లాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రైతు భరోసా కేంద్రాలు రైతు దగా కేంద్రాలుగా తయారయ్యాయన్నారు. మన సభలకు ఇబ్బందులు సృష్టించాలి అని కొందరు వైసీపీ వాళ్లు వస్తున్నారు. నేను మీటింగ్ పెడితే వైసీపీ కార్యకర్తలను పంపి మీటింగ్ ను చెడగొట్టే ప్రయత్నం చేశారు అని ఆరోపించారు. జగన్ సిఎం స్థానంలో ఉన్నాడు కాబట్టి తిరగాలి అంటున్నా. అప్పుడు అధికారులు కదులు తారు. సాయం అందుతుందన్నారు.  ముఖ్యమంత్రికి మానవత్వం లేదా? రైతుల ఇబ్బందుల్లో ఎందుకు రాడు ? నేను రాకపోయి ఉంటే ప్రభుత్వం రైతుల మోహం చూసేదా? అని ప్రశ్నించారు. భయపడితే మనమే నష్టపోతాం. ప్రజలల్లో  చైతన్యం రావాలి. సైకో భారి నుంచి  రాష్ట్రాన్ని కాపాడుకోవాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# తప్పుడు కేసులు ఎత్తేస్తాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం అమాయకులపై బనాయించిన తప్పుడు కేసులను ఎత్తేస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నందికొట్కూరు నియోజకవర్గం తర్తూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో 2,200 జనాభా ఉన్నారు. గ్రామానికి తూర్పువైపున 3,500 ఎకరాల పొలాలు ఉన్నాయి. మీ ప్రభుత్వం వచ్చాక లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరుచేసి మా పొలాలకు నీరందించండి. మా గ్రామంలో ప్రతి ఏటా ఏప్రిల్ లో 20రోజులపాటు జాతర జరుగుతుంది. జాతరలో తీవ్ర నీటిఎద్దడి ఎదుర్కొంటున్నందున పరిష్కారం చూపండి. మా గ్రామంలోని మహమ్మద్ కుంటలో అధికారపార్టీ నాయకులు అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేపట్టడంతో ఇబ్బందిగా ఉంది. అడ్డుకుంటే కేసులు పెడుతున్నారు. మా గ్రామ వైసిపి నాయకుడు, సర్పంచ్ మేనమామ టీటీడీ ఈఓగా పనిచేస్తున్నారు. ఆయన అండదండలతో అధికారాన్ని ఉపయోగించి మాపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మాపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కొండలు, గుట్టలు, వాగులు, వంకలన్నీ మాయమై పోతున్నాయి. అక్రమ గ్రావెల్ తవ్వకాలతో అడ్డగోలుగా దోచుకోవడం, అడ్డువచ్చిన వారిపై తప్పుడు కేసులు మోపడం ఈ ప్రభుత్వంలో నిత్యకృత్యంగా మారాయి. బాధితులపైనే ఎదురుకేసులు పెట్టడం రాజారెడ్డి రాజ్యాంగంలో ప్రత్యేకత. తర్తూరు గ్రామంలో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# మహానాడు విజయవంతానికి 15 కమిటీల ఏర్పాటు

## జాబితా విడుదల చేసిన అచ్చెన్నాయుడు



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27,28 తేదీలలో రాజమహేంద్రవరం లో నిర్వహించ తలపెట్టిన మహానాడుకు ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు. ఇందుకు సంబంధించి 12 వ తేదీన భూమిపూజ నిర్వహించనున్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు సైతం తోడు కావటంతో ఈ మహానాడుకు ఒక ప్రత్యేకత ఏర్పడింది. మహానాడును విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన నాయకులతో 15కమిటీలను ఏర్పాటు చేశారు. ఆయా కమిటీల జాబితాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం విడుదల చేశారు. ఆ వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

**1. ఆహ్వాన కమిటీ:** కింజరాపు అచ్చెన్నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్

**2. తీర్మానాల కమిటీ:** యనమల రామకృష్ణుడు, ఎంఏ శరీఫ్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కాలవ శ్రీనివాసులు, నక్కా ఆనందబాబు, గుమ్మడి సంధ్యారాణి, నిమ్మల రామానాయుడు, బోండా ఉమామహేశ్వరరావు, టిడి జనార్ధన్, బూర్ల రామాంజనేయులు, గురజాల మాల్యాద్రి, రావుల చంద్రశేఖర రెడ్డి (తెలంగాణ), చిలువేరు కాశీనాథ్ (తెలంగాణ), ఎకె గంగాధర రావు (తెలంగాణ)

**3. వసతి ఏర్పాట్ల కమిటీ:** గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి అప్పారావు, కె ఎస్ జవహర్, గన్ని కృష్ణ, గన్ని వీరాంజనేయులు, తోట సీతారామలక్ష్మి, రెడ్డి సుబ్రహ్మణ్యం, బూరుగుపల్లి శేషారావు, జ్యోతుల నవీన్, వనమాడి కొండబాబు, పెందుర్తి వెంకటేష్, ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, బడేటి రాధాకృష్ణ (చంటి), యనమల దివ్య, చిట్టాబత్తిన చిట్టిబాబు, మన్నవ మోహనకృష్ణ, బంటు వెంకటేశ్వర్లు (తెలంగాణ), కనగల సాంబశివరావు(తెలంగాణ).

**4. సభా నిర్వహణ కమిటీ:** వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ, కింజరాపు రామ్మోహననాయుడు, వంగలపూడి అనిత, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, కూన రవికుమార్, పీతల సుజాత, అయితాబత్తుల ఆనందరావు, బొడ్డులూరి వెంకటేశ్వరరావు, ఏవి రమణ, మాల్రెడ్డి శ్రీనివాసరెడ్డి (తెలుగు రైతు), నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ), జక్కలి ఆయిలయ్య (తెలంగాణ)

**5. భోజనాల ఏర్పాట్లు కమిటీ:** నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, మాగంటి బాబు, రెడ్డి అనంతకుమారి, వేగుళ్ళ జోగేశ్వరరావు, చింతమనేని ప్రభాకర్, ఆదిరెడ్డి భవానీ, బండారు సత్యానందరావు, అరిమిల్లి రాధాకృష్ణ, వి శివరామరాజు (కలవపూడి శివ), దాట్ల సుబ్బరాజు, వలవల బాబ్జీ, వసంత సత్యనారాయణ, పర్చూరి కృష్ణ, సుఖవాసి శ్రీనివాస్, కొత్త నాగేంద్రబాబు, సత్యవాణి ములక, పరుచూరు ప్రసాద్, షేక్ హసన్ బాషా, గుజ్జర్లపూడి బాబూరావు, గరిమెళ్ళ నరేంద్ర చౌదరి.

**6. పత్రికా, మీడియా మరియు సోషల్ మీడియా సంబంధాల కమిటీ:** సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి, గునపాటి దీపక్ రెడ్డి, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జీవి రెడ్డి, గౌతు శిరీష, చింతకాయల విజయ్, ద్వారపురెడ్డి జగదీష్, ఆనం వెంకట రమణారెడ్డి, పీల్లి మాణిక్యాలరావు, సయ్యద్ రఫీ, దారపనేని నరేంద్ర, బేతరాజు శ్రీధర వర్మ, బోళ్ళ సతీష్ బాబు, టీడీఎల్పీ సురేష్, తిరుణాగ్రి జ్యోత్స్న (తెలంగాణ), కాట్రగడ్డ ప్రసూన (తెలంగాణ), ప్రకాష్ రెడ్డి (తెలంగాణ), జియ్యని సురేష్ (తెలంగాణ).

**7. ఆర్థిక వనరుల కమిటీ:** అనగాని సత్యప్రసాద్, బీదా రవిచంద్ర, రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, జీవి ఆంజనేయులు, పర్చూరి అశోక్ బాబు, మత్తుకుమిల్లి శ్రీ భారత్, దామచర్ల సత్య, కంచెర్ల శ్రీకాంత్, పారేపల్లి (డూండీ) రాకేష్, శిష్టా లోహిత్, కాసాని వీరేష్ (తెలంగాణ), ఎన్ దుర్గా ప్రసాద్ (తెలంగాణ), బి షకీలా రెడ్డి (తెలంగాణ).

**8. సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ:** పంతగాని నరసింహ ప్రసాద్, ఏం డి నజీర్, ముప్పిడి వెంకటేశ్వరరావు, గిడ్డి ఈశ్వరి, బొరగం శ్రీనివాసరావు, గుమ్మడి గోపాలకృష్ణ, జీవిఎన్ శేఖర రెడ్డి, పి సాయిబాబా (తెలంగాణ), చంద్రహాస్ (తెలంగాణ).

**9. ఫోటో ప్రదర్శన కమిటీ:** పంచుమర్తి అనూరాధ, చిక్కాల రామచంద్రరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆచంట సునీత, భీమనేని వందనాదేవి, చిగురుపాటి సూర్యనారాయణ, ఎన్ పద్మావతి, వడ్డేపల్లి సాంబశివరావు (నందిగామ), శ్రీపతి సతీష్ కుమార్ (తెలంగాణ), కానూరి జయశ్రీ (తెలంగాణ), వల్లారపు శ్రీనివాస్ (తెలంగాణ).

**10. ప్రతినిధుల నమోదు కమిటీ:** చింతకాయల విజయ్, కిమిడి నాగార్జున, గంటి హరీష్, ఏం ఎస్ రాజు, గొట్టుముక్కల రఘురామ రాజు, తేజస్వీ పొడపాటి, పరిటాల శ్రీరామ్, కావాలి గ్రీష్మశ్రీ, నాదెండ్ల బ్రహ్మం, కిడారి శ్రావణ్, ఎస్ పి సాహెబ్, బొంతు శివ సాంబిరెడ్డి, దేవినేని శంకర్ నాయుడు, ఏం వి ఎస్ చౌదరి, జబ్బవరపు వెంకట్, తళ్ళికోట హరికృష్ణ (తెలంగాణ), చిరంజీవి రాజు (తెలంగాణ).

**11. సభా, ప్రాంగణ పర్యవేక్షణ కమిటీ:** గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి వాసు, ప్రత్తిపాటి పుల్లారావు, పితాని సత్యనారాయణ, బండారు సత్యనారాయణ మూర్తి, బుద్ధా వెంకన్న, గొల్లపల్లి సూర్యారావు, గద్దె రామ్మోహన్, ముళ్ళపూడి బాపిరాజు, కె బుచ్చి రామప్రసాద్, చెన్నుపాటి గాంధీ, రవి యాదవ్, బండారు హనుమంతరావు, గంటా గౌతమ్, రవీంద్ర చారి (తెలంగాణ), పి జయరాం చంద్ర (తెలంగాణ), సాయి నాగార్జున(తెలంగాణ).

**12. నగర అలంకరణ కమిటీ:** నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, ఆదిరెడ్డి వాసు, నామన రాంబాబు, యర్రా వేణుగోపాల్ రాయుడు, దేగల ప్రభాకర్, శిష్టా లోహిత్, దుడ్డుపూడి శ్రీధర్, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, మచ్చేటి ప్రసాద్, పండూరి అప్పారావు, మజ్జి రాంబాబు, కోయిల రమణ, కొడాలి రామకృష్ణ, కంటిపూడి రాజేంద్ర.

**13. రవాణా మరియు వాహన పార్కింగ్ కమిటీ:** మంతెన రామరాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, పిజివిఆర్ నాయుడు (గణబాబు), బెందాలమ్ అశోక్, దాట్ల సుబ్బరాజు, మద్దిపాటి వెంకటరాజు, కాశీ నవీన్ కుమార్, కుడిపూడి సత్తిబాబు, దేవతోటి నాగరాజు.

**14. రక్తదానం, మెడికల్ క్యాంపు కమిటీ:** డాక్టర్ జెడ్ శివప్రసాద్, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్, డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్, డాక్టర్ గురుప్రసాద్, డాక్టర్ సురేష్, పారుపల్లి రవీంద్ర (తెలంగాణ), శ్రీ రామోజు శివ కుమారు (తెలంగాణ).

**15. వాలంటీరుల నిర్వహణ కమిటీ:** భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి, బండారు అప్పలనాయుడు, దారు నాయక్, శ్రీరామ్ చినబాబు, ఎం ప్రణవ గోపాల్, అనిమిని రవినాయుడు, ముత్తినేని రాజేష్, దేవినేని చంద్రశేఖర్, కటకంశెట్టి ప్రభాకర్, వీరంకి వెంకట గురుమూర్తి, ఆగిరిపల్లి శివరామకృష్ణ, గడుపూడి నారాయణ స్వామి, పోతుగంటి పేరయ్య, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ (బుజ్జి), నాగ శ్రవణ్ కిలారు, ధూళిపూడి బాబీ.

# జనాభా దామాషాలో యాదవ కార్పొరేషన్‌కు నిధులు

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే జనాభా ప్రాతిపదికన యాదవ కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాద యాత్ర సందర్భంగా గురువారం నందికొట్కూరు నియోజకవర్గం జూపాడులో యాదవ సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. జిఓ 559/06 ప్రకారం గొర్రెలు, ఆవుల సొసైటీలకు 5ఎకరాల భూమిని కేటా యించాలి. 50సంవత్సరాలు దాటిని గొర్రెలు, ఆవుల కాపరులకు రూ.3వేల పెన్షన్ ఇవ్వాలి. పాలడెయిరీ చైర్మన్ పదవులు యాదవులకు కేటాయించాలి.



యాదవ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి. మా గ్రామంలో శ్మశానం లేకపోవడంతో కెసి కెనాల్ లో దహనం చేస్తున్నాం. శ్మశానానికి స్థలం కేటా యించాలి. ప్రైవేటు ఆసుపత్రుల్లో డెలివరీల పేరుతో భారీగా డబ్బు వసూలు చేస్తు న్నారు. మా గ్రామంలో హాస్పటల్ నిర్మించాలి. గ్రామంలో శ్రీకృష్ణుడి గుడి, కళ్యాణ మండపం కోసం 15సెంట్ల స్థలం కేటాయించాలి అని వారు విజ్ఞప్తి చేశారు.

వారి సమస్యలపై నారా లోకేష్ సాను కూలంగా స్పందించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బిసిలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది. గతంలో గొర్రెలు, గోవుల సొసైటీకు కేటాయించిన భూములను వైసిపి నేతలు కబ్జాచేశారు. యాదవులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చిన పార్టీ టిడిపి. గత ప్రభుత్వంలో కీలకమైన ఆర్థికమంత్రి, టిటిడి బోర్డు చైర్మన్ వంటి పదవులను యాదవులకు కేటాయించాం. గొర్రెలు, ఆవులను మేపుకోవడానికి ఖాళీగా ఉన్న బంజరుభూములను కేటాయిస్తాం. జూపాడు గ్రామంలో శ్మశానం, యాదవుల కళ్యాణ మండపానికి స్థలాలు కేటాయిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



అకాల వర్షాలకు లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన సర్కారు.. వారి జీవితాలతో ఆడుకుంటోంది. ఇదేం అన్యాయం అని అన్నదాతలు ప్రశ్నిస్తే.. వారిపైనే దౌర్జన్యాలకి దిగుతున్నారు రౌడీ పాలకులు. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# 18న ఎస్‌కోటకు చంద్రబాబు

నారా లోకేష్ యువగళం పాదయాత్ర మే 15వ తేదీకి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఏడు కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టడం జరిగిందని సంజయ్‌నాయుడు స్వామి అన్నారు. ఈ కార్యక్రమం శృంగవరపుకోట ఇన్చార్జ్ మరియు మాజీ శాసన సభ్యురాలు అయినటువంటి కోళ్ల లలిత కుమారి పర్యవేక్షణలో టీఎన్ఎస్ఎఫ్ మరియు తెలుగు యువత మరియు ఐ టి డి పి సమీక్షతో ఈ యొక్క పాదయాత్ర 7 కిలోమీటర్లు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం కార్యకర్తలు మహిళలు మరియు నాయకులు ప్రతి ఒక్కరు కూడా విచ్చేసి జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర క్రియాశీలక కార్యవర్గ సభ్యులు టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గొర్రిపోటు సంజయ్ నాయుడు స్వామి తెలియజేశారు.

అలాగే మే 18 వ తేదీన విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గం ఇదేం కర్మ కార్యక్రమం భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విచ్చేయడం జరుగుతుందన్నారు. బహిరంగ సభ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కూడా శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు అయినటువంటి శ్రీమతి కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో టీఎన్ఎస్ఎఫ్



మరియు తెలుగు యువత మరియు ఐటీడీపీ సమీక్షతో ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా అధిక సంఖ్యలో పాల్గొని గౌరవనీయులు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర క్రియసీల కార్యవర్గ సభ్యులు టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గొర్రెపోటు సంజయ్ నాయుడు స్వామి పేర్కొన్నారు. ఈ యొక్క పాల్గొన్నవారు టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు డెక్క ఈశ్వరరావు మరియు ఉపాధ్యక్షులు సంజయ్ నాయుడు స్వామి మరియు కాకినాడ సాయి కృష్ణ సభ్యులు కొండలరావు సూర్య తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రాజేష్ మరియు నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ కరెడ్ల సత్యనారాయణ . వాసు . కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సానుభూతి పరులపై కక్ష సాధింపులు

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులపై వైసీపీ నాయకులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పులివర్తి నాని ఆరోపించారు. చెర్లోపల్లి పంచాయితీలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తిరుగుతున్న సందర్భంలో చాలా చోట్ల టీడీపీ సానుభూతి పరుల ఫించన్లు తొలగించడం, రేషన్ కార్డులు రద్దు చేయడం, ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురిచేయడం, చివరికి వికలాంగులను కూడా బెదిరించడం వంటి అంశాలు తన దృష్టికి వచ్చాయన్నారు. ఈ ఘటనలను



ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యంచేసి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని తప్పుబట్టారు. వ్యవస్థలను గౌరవించాలి తప్ప కక్ష సాధింపు ధోరణి తగదన్నారు. ఎన్నికల ముందు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పులివర్తి నాని ఆరోపించారు. ఇదేనా పార్టీలకు అతీతంగా సేవలందించడం అని సూటిగా ప్రశ్నించారు. ప్రతి గ్రామానికి సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి ప్రతి ఒక్కరికీ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు శాయాశక్తులా కృషి చేస్తానని చెప్పి నాలుగేళ్లుగా టీడీపీ సానుభూతి పరులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, పార్టీలకు అతీతంగా అందరికీ ఒకే విధంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పులివర్తి నాని అన్నారు.

## టీడీపీ కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలి: సంధ్యారాణి

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నాయకులు కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ పొలిటీ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి కోరారు. పోలిట బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి కార్యాలయం ఆవరణలో తెలుగుదేశం పార్టీ నాయకులకు బూత్ కమిటీలకు ఆర్టీఎస్ శిక్షణా తరగతి బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీకు సంబంధించిన యాప్ డౌన్లోడ్ చేసుకుని పార్టీ అడిగిన సమాచారాన్ని అందించాలని తెలుగుదేశం పార్టీ హయంలో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలని ప్రజలకు ఉన్న సమస్యలను ప్రతి ఇంటికి వెళ్లి తెలుసుకొని ఆ సమాచారాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి సమాచారం అందించాలని రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలూరు నియోజకవర్గం పరిశీలకులు మూర్తి యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మాది తిరుపతిరావు ముఖి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేయాలి: కురుగొండ్ల

గ్రామస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేయడానికి నాయకులు కృషి చేయాలని ఐటీడీపీ తిరుపతి పార్లమెంటు కోఆర్డినేటర్ యాచేంద్ర నాయుడు అన్నారు. మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆయన నివాసంలోని పార్టీ కార్యాలయంలో వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాచేంద్ర నాయుడు మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి రూపొందించిన యాప్ ను వినియోగించడంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు, నాయకులు పులికొల్లు రాజేశ్వరరావు, రాయి మస్తాన్నాయుడు, పప్పు చంద్రమౌళిరెడ్డి, శ్రీరామదాసు గంగాధర్, సీసీ నాయుడు, చలపతి, సుధ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి: నిమ్మల



రైతుల నుంచి ప్రభుత్వం 5 కేజీలు అదనంగా తీసుకున్న సొమ్ము రైతులకు తిరిగి ఇచ్చేవరకు పోరుబాట ఆగదని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గురువారం చెప్పారు. ఈ నెల 12న చంద్రబాబు పర్యటన జిల్లాలో విజయం కావాలని కోరుతూ టిడిపి కార్యాలయంలో రైతులతో సమావేశం అయ్యారు. ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అకాల వర్షాలకు రైతులు తీవ్ర ఇక్కట్లు పడగా కనీసం అధికారులు, మంత్రులు రాకపోవడంతో రైస్ మిల్లు వద్ద ధాన్యం కొనే పరిస్థితి లేదని చెప్పారు. చంద్రబాబు జిల్లాలో పర్యటించగానే అధికారులు, మంత్రులు పర్యటించి రైతులు ధాన్యాన్ని కొనే పరిస్థితి కలిగిందని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా బస్తాకు 5 కేజీలు సొమ్ము తీసుకున్న ప్రభుత్వం ఆ సొమ్ము రైతులకు తిరిగి ఇవ్వాలని పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## టిడిపి నేతలకు నివాళులర్పించిన బత్యాల



ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామనివాసి మాజి సర్పంచ్ చౌడవరం శంకరయ్య మరియు పెనగలూరు మండలం ఓబిలి గ్రామనివాసి సోమేసుల సిద్ధమ్మ ఆకస్మికంగా మృతి చెందగా వారి పార్థివదేహాలకి బుధవారం మాజి ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న బత్యాల

రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం శేఖరాజుపల్లి గ్రామపంచాయతీ లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి(ఇంచార్జ్) బత్యాల చంగల్ రాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వైకాపా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యవసర ధరలు, మద్యపానం/ మాదకద్రవ్య సమస్య, కుంటుపడిన అభివృద్ధి, ఇసుక మాఫియా, తాగునీటి సమస్య, అవినీతి, మహిళల భద్రత, కరెంటు సమస్య, దుర్భరమైన రోడ్లు, నిధులు దుర్వినియోగం, గిట్టుబాటు ధరల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

పార్టీ పాటలు

# అప్పులే.. అప్పులు

ఇప్పటికే పీకల లోతుల్లో ఉన్న వైసీపీ సర్కార్ మరిన్ని అప్పుల మీద అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతోంది. 2023బి 24 ఆర్థిక సంవత్సరం మొదట్లోనే ఒకేసారి రూ.6 వేల కోట్లు రుణం తీసుకున్నారు. మరో పక్షం రోజులు గడవకముందే మరో మూడు రు.3.500 కోట్ల అప్పు చేసింది. మంగళవారం రిజర్వ్ బ్యాంక్ వద్ద సెక్యూరిటీ బాండ్ల వేలంలో పాల్గొని మళ్లీ రూ. 3,500 కూడా తీసుకుంది. ఇందులో వెయ్యి కోట్లు ఆరు సంవత్సరాలకు 7.34 శాతం మరో వెయ్యి కోట్లు 20 సంవత్సరాలకు 7.38% వడ్డీతో తీసుకున్నది. అలాగే మరో రూ.500 కోట్లు 8 సంవత్సరాలకు 7.4% వడ్డీతో తీసుకుంది. మరో రూ.500 కోట్లు 15 ఏళ్లకు 7.38% వడ్డీతో ఏపీ ప్రభుత్వం అప్పుగా తీసుకున్నది. రిజర్వ్ బ్యాంకు ఓడి రూ. 1500 కోట్లు మినహాయించే అవకాశం ఉంది. మిగతా సొమ్ము ప్రభుత్వ ఖజానాకు జమ కానుంది. తాజాగా తీసుకున్న డబ్బుతో గడిచిన 45 రోజుల్లో వైసిపి ప్రభుత్వం రూ .9,500 అప్పు చేసినట్లు అయింది. ఈ డిసెంబర్ వరకు మొత్తం తొమ్మిది నెలలకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.30, 275 కోట్ల రూపాయలు రుణం తీసుకునేందుకు అనుమతిని ఇవ్వగా నెలన్నార లోపే అందులో మూడోవంతు రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం జి ఎస్ డి పి రూ.14.400 కోట్లుగా అంచనా వేస్తున్నారు. అందులో నికర పరిమితిని లెక్కించి దానికి ఏడాది లోపు తిరిగి చెల్లించే రుణాల మొత్తాన్ని కలిపి ఎంత అప్పు చేయవచ్చో తే. వాటిని ప్రజా రుణం, కేంద్ర రుణాలు, ఇతర రుణాల మినహాయిస్తారు. దీని ప్రకారం స్థూల ఉత్పత్తిలో 3.5% మంచకుండా రాష్ట్ర ప్రభుత్వ అప్పు ఉండాలి. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖలోని వ్యయ నియంత్రణ విభాగం ఒక రాష్ట్రానికి ఉన్న ప అప్పులన్నింటిని పరిగణలోకి తీసుకొని నిబంధనల ప్రకారం మినహాయింది మిగతా మొత్తాలకు మాత్రమే రుణం చూసి తీసుకొనేలా అనుమతిస్తుంది. వీటికి భిన్నంగా ఏపీలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి అంచనాలను పెంచి చూపటం వంటి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా వైసీపీ సర్కార్ ఏ నిబంధనలను పట్టించుకోవటం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో రాష్ట్ర సర్కార్ కు పూర్తిగా అండగా నిలబడుతూ అంచనాలకు మించి అప్పు చేయడానికి ప్రోత్సహిస్తుంది. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మీద కార్పొరేషన్ల పేరుతో పెద్ద మొత్తంలో చేస్తున్న అప్పులు. గ్యారంటీలను రాష్ట్రం లెక్కల్లో చూపకుండా రహస్యంగా ఉంచుతోందని కాగ్ మొత్తు కుంటుంది.కేంద్ర ప్రభుత్వం మాత్రం పైకి కార్పొరేషన్ల పేరుతో చేస్తున్న అప్పులను నికర రుణ పరిమితి తో కలిపి లెక్కిస్తామని చెబుతున్నప్పటికీ అటువంటి పరిస్థితులు మాత్రం కానరావడం లేదు. మొత్తానికి జగన్ సర్కార్ సంక్షేమం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రజల నెత్తిపై మోయలేని బండను పెడుతోంది.

# ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి : ఆలపాటి

ముఖ్యమంత్రి ప్రత్యేకకార్యదర్శి దువ్వూరి కృష్ణ రాష్ట్రఆర్థిక పరిస్థితి బాగుందని, ప్రజలకు స్పష్టంగా వాస్తవాలుతెలిసేలా జగన్మోహన్ రెడ్డి పరిపాలిస్తున్నారని చెప్పడంచూస్తే, చిన్నవయ సులో పెద్దపెద్ద అబద్ధాలు చెప్పే నేర్పరితనం ఆయనకు ఎలా వచ్చిందా అనే సందేహం కలుగు తోందని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సందేహం వ్యక్తంచేశారు. మంగళగిరి లోనిపార్టీ జాతీయకార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 4ఏళ్లలో వైసీపీప్రభుత్వం రూ.75,400కోట్ల మూలధనవ్యయం (కేపిటల్ ఎక్స్ పెండేచర్) ఖర్చు చేసినట్టు, గతప్రభుత్వం 5ఏళ్లలో రూ.76,139కోట్లు ఖర్చుపెట్టినట్టు దువ్వూరి కృష్ణచెప్పడం విడ్డూరంగా ఉంది. 4ఏళ్లలో వైసీపీప్రభుత్వ బడ్జెట్ రూ.12,18,079 కోట్లు అయితే, గతప్రభుత్వ ఐదేళ్లబడ్జెట్ కలిపి రూ.7,08,624కోట్లుమాత్రమే. ఈ రెండింటినీ ఎలా పోలుస్తా రు? కాగ్ చెప్పినట్టు 2021-22లో అన్నిరాష్ట్రాల సరాసరి మూలధనవ్యయం మొత్తం ఖర్చులో 14శాతం, ఆంధ్రప్రదేశ్ లో చేసింది కేవలం 9.1శాతం మాత్రమే. ఈ వాస్తవాన్ని కాదనగలరా అని ప్రశ్నించారు. కోవిడ్‌తో ప్రభుత్వ ఆదాయం తగ్గిందన్న దువ్వూరి వ్యాఖ్యలు అసత్యాలు. జగన్మోహన్ రెడ్డి అసమర్థతను కప్పిపుచ్చేందుకు దువ్వూరి కృష్ణ కోవిడ్ అని, సరిగా పన్నులు వసూలు కాలేదని చెప్పుకొచ్చారు. రాష్ట్రాల బడ్జెట్‌ను విశ్లేషించే కాగ్ నివేదికను చూస్తే ఈ ప్రభుత్వడొల్లతనం ఏమిటో తెలుస్తుంది. 2018-19లో టీడీపీ ప్రభుత్వానికి రూ.58,107కోట్ల ఆదాయం పన్నులరూపంలో వస్తే, 2023-24లో రూ.1,02,651కోట్ల ఆదాయం వస్తుందని జగన్ ప్రభుత్వమే చెబుతోంది. అలానే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో 2018-19 సంవత్సరానికి టీడీపీ ప్రభుత్వంలో రూ.19,456కోట్లు వస్తే, 2021-22లో రూ.46,834 కోట్లు వచ్చాయి. మొత్తం రెవెన్యూ ఆదాయం పరిశీలించినాకూడా టీడీపీప్రభుత్వం కంటే వైసీపీప్రభుత్వానికి లక్షకోట్లకు పైగా ఎక్కువ ఆదాయం వచ్చింది. తమప్రభుత్వానికి ఆదాయం తగ్గినా పేదలసంక్షేమానికి ఎక్కువ ఖర్చుపెట్టినట్టు దువ్వూరిచెప్పారు. టీడీపీప్రభుత్వంలో అమలైన సంక్షేమపథకాలు ఎన్ని.. జగన్ అమలుచేస్తున్న పథకాలెన్నో కృష్ణకుతెలియదా? ఇళ్లపట్టాల ముసుగులో పేదలకు పనికిరాని సెంటుపట్టాలు ఇచ్చి, దానికోసం ఖర్చుపెట్టిన మొత్తాన్ని కేపిటల్ ఎక్స్ పెండేచర్ లోచూపే ప్రయత్నంచేశారు. దానిపై జగన్ ప్రభుత్వానికి కాగ్ మొట్టికాయలు వేసిం ది నిజంకాదా? జగన్మోహన్ రెడ్డి, ఆయనప్రభుత్వం చేసిన పాపాలను ప్రజలు అను భవిస్తున్నారని దువ్వూరి గ్రహించాలి. టీడీపీప్రభుత్వం సంవత్సరానికి చేసినఅప్పు రూ.34,975కోట్లు అయితే, వైసీపీప్రభుత్వం సంవత్సరానికి చేసిన అప్పు రూ.99,690కోట్లు. 2014 సంవత్సరంలో రాష్ట్రం విడిపోయేటప్పటికి అప్పులు గ్యారంటీలు కలిపి రూ.1,32,079.16కోట్లు. 2019 మార్చినాటికి రాష్ట్రఅప్పు మొత్తం రూ.3,06,952కోట్లు. అంటే టీడీపీప్రభుత్వం ఐదేళ్లలో చేసినఅప్పు కేవలం రూ.1,74,873కోట్లు, అనగా సంవత్స రానికి రూ.34,975కోట్లు మాత్రమే. (రూ.3,06,952-1,32,079 రూ.1,74,873 కోట్లు.) 2023మార్చినాటికి రాష్ట్రప్రభుత్వఅప్పు రూ.4,42,442కోట్లుఅని గ్యారంటీలు రూ.1,44, 875కోట్లు అని కృష్ణగారే చెప్పారు. కానీ బడ్జెట్ వెలుపల చేసిన ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్‌ని రూ.1,18,393కోట్లు కావాలనే ఆయన బయటకు చెప్పలేదు. అన్నింటికి కలిపితే మార్చి 2023నాటికి రాష్ట్రం అప్పు రూ.7,05,710కోట్లు. అంటే జగన్మోహన్ రెడ్డిప్రభుత్వం 4ఏళ్లలో చేసినఅప్పు రూ.3,98,758 కోట్లు. అనగా సంవత్సరానికి రూ.99,690 కోట్లు. బడ్జెట్ కేటాయింపులు-ఖర్చులు, కేపిటల్ ఎక్స్ పెండేచర్ వివరాల్ని జగన్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు ఉంచడంలేదో దువ్వూరి చెప్పాలన్నారు. రాష్ట్రాభివృద్ధికోసం పెట్టిన ఖర్చుని బడ్జెట్లో చూపకుండా ప్రభుత్వసొమ్ముని, ప్రజలసొమ్ముని జగన్మోహన్ రెడ్డి సర్కార్ దుర్వినియోగంచేసిందనే వాస్తవం దువ్వూరి గ్రహించాలి. బడ్జెట్ వివరాలు, కేపిటల్ ఎక్స్ పెండేచర్ వివరాల్ని జగన్ సర్కారు ఎప్పుడైనా పారదర్శకంగా ప్రజలముందు ఉంచిందా అని అడిగారు. పవర్ సెక్టార్లో ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు దాదాపు రూ.22వేలకోట్లవరకు ఉన్నాయి. ఈ విధంగా ఇతరరంగాల్లో వేలకోట్ల చెల్లింపుల్ని జగన్ సర్కార్ పెండింగ్‌లో పెట్టింది. పెన్షన్, జీపీఎఫ్, డీఏలు, టీఏలు, ఇలా ఏవ్యవస్థకు ఎంతమొత్తం పెండింగ్ పెట్టారో పాలకులు చెప్పగలరా? పాలకులతరువున దువ్వూరి కృష్ణ వాస్తవాలు బయటపెట్టగలరా? చేతిలో బ్లూమీడి యాఉందని ఏదిపడితే అదిచెప్పడంకాదు. ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, ఇతరవర్గాలకు ఉన్న బకాయిల వివరాలపై ప్రభుత్వం తక్షణమే పూర్తి వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ నిర్వాకంతో ప్రజల తలసరి అప్పపెరిగింది... ఆదాయం పడిపోయింది. నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థను సర్వనాశనంచేసింది జగన్ సర్కార్ కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వనిర్వాకంతో ప్రజలతలసరి అప్పుఎంతపెరిగిందో, వారి ఆదాయం ఎంత పడిపోయిందో ఆర్థికనిపుణుడు అయిన దువ్వూరికితెలియదా అని అడిగారు. సీ.ఎఫ్.ఎం.ఎస్ నిధుల్నిఎలా దుర్వినియోగ పరిచారో, తెలియచేస్తూ కేంద్రం ఇచ్చిన వివరణపై ఏం సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు. కాగ్ ఎన్నిసార్లు అడిగినా జగన్ ప్రభుత్వం లెక్కలకు సంబంధించిన వివరాల్ని ఎందుకు చెప్పలేదో దువ్వూరి సమాధానం చెప్పాలి. ప్రజల సొమ్ముకి లెక్కలుచెప్పని ప్రభుత్వం దొంగప్రభుత్వం కాదా అని దువ్వూరిని ప్రశ్నిస్తున్నాం. 2018 జూన్ లో ఈ ప్రభుత్వం ఏర్పాటైతే, 2019నాటికే విద్యారంగంలో అద్భుతప్రగతి సాధించామని సిగ్గులేకుండా దువ్వూరి అబద్ధాలుచెప్పారు. గత ప్రభుత్వం విద్యారంగంలో తీసుకొచ్చిన సంస్కరణలఫలితాల్ని మీప్రభుత్వఖాతాలో వేసుకోవ డం సిగ్గుచేటుకాదా అని ప్రశ్నిస్తున్నాం. నాడు-నేడు పేరుతో జగన్ ప్రభుత్వంచేసిన పాపాలకు అటు విద్యార్థులభవిష్యత్ తో పాటు, ఇటు ఉపాధ్యాయుల జీవితాలు కూడా తలకిందులయ్యాయి. ఇంగ్లీష్ మీడియంపేరుతో రాజకీయాలుచేసి, అంతిమంగా విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారు. ఎన్.సీ.ఆర్ నివేదిక ప్రకారం 2017లో ప్రాథమిక విద్యను అందించడంలో దేశం 65.07 శాతం పురోగతిసాధిస్తే, ఏపీమాత్రం 75.03 శాతం సాధించింది. కానీ2021లో మూడో తరగతిప్రవేశాల్లో దేశ వ్యాప్తంగా 59శాతం ప్రగతినమోదైతే, ఏపీలో మాత్రం54శాతానికే పరిమితమైంది. అలానే 5 వతరగతి ప్రవేశాల్లోకూడా ఏపీ 53శాతానికే పరిమితమైంది. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకుండా, డీఎస్సీ నిర్వహించకుండా, స్కూళ్లను విలీనంచే సి, అంతిమంగా ప్రాథమికవిద్య దశలోనే విద్యార్థుల జీవితాల్ని తుంచేసింది జగన్ ప్రభుత్వం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో పదోతరగతి ఫలితాల్లో ఏపీ దేశంలోనే రెండోస్థానంలో నిలిస్తే, ఇప్పుడు అట్టడుగు స్థానంలో నిలిచింది నిజంకాదా అని అడిగారు. ఇవేవీ దువ్వూరి కంటికి కనిపించడంలేదా అని ప్రశ్నించారు. జగన్ అవినీతి,దోపిడీతో అధోగతిపాలైన రాష్ట్రం రూపురేఖల్ని ప్రజలకు తెలియకుండా చేయడంకోసం దువ్వూరి మసిపూసి మారేడుకాయచేసే ప్రయత్నం చేశాడు." అని ఆలపాటి స్పష్టంచేశారు.



మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> తడిసిన ప్రతి పంట చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. సర్వేలు, సంతకాలు, కంటితుడుపు ప్రకటనలు వద్దు. నేరుగా నష్టపోయిన రైతుల వద్దకు వెళ్ళి షరతులు లేకుండా పంట కొనుగోలు చేసి త్వరిత గతిన సొమ్ము చెల్లించాలి.
> – దూళిపాళ్ల నరేంద్ర, టిడిపి సీనియర్ నేత

## మహానాడు భూమి పూజ ఏర్పాట్లు పరిశీలించిన నేతలు



కడియం మండలం వేమగిరిలో మహానాడు 2023 జరిగే ప్రాంగణాన్ని టీడీపీ నేతలు గురువారం పరిశీలించారు. శుక్రవారం మహానాడు 2023 కార్యక్రమానికి భూమి పూజ చేయనున్న నేపథ్యంలో పూజ కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాజీ మంత్రి జవహర్ మాజీ ఎమ్మెల్యేలు రామకృష్ణారెడ్డి, శేషరావులు పరిశీలించారు. సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం టీడీపీ ఇన్చార్జ్ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కానీ టోల్ ఫ్రీ నెంబర్లు ఎందుకు..?



ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు ఎందుకని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని గంటా నూకరాజు అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా 1902 టోల్ ఫ్రీ నెంబర్లకు లబ్ధిదారులు ఫోన్ చేయాలని చెబుతున్నారని, ఫోన్ చేసిన ఎంతమంది లబ్ధిదారులకు న్యాయం జరిగింది.? ఎన్ని సమస్యలను పరిస్కరించారో చెప్పగలరా.? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజదాని రైతుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి. ఉపాధ్యాయుల సమస్యలు అలానే వెంటాడుతూ ఉన్నాయి. కాంట్రాక్టుల బిల్లులు చెల్లింపులో న్యాయం జరగలేదు. ఒకపక్క అప్పుల ఊబిలో రాష్ట్రం కొట్టు మిట్టాడుతుంటే. వడ్డీలు చెల్లించడం కోసం అప్పులమీద అప్పులు చేస్తుంటే. ఇప్పుడు జగనన్నకు చెబుదాం కార్యక్రమం అంటూ కొత్త నాటకానికి తెరతీశారని ఎద్దేవా చేసారు. ఇప్పుడు నడుస్తున్న స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి తేడా ఏమైనా ఉందా.? అని అన్నారు. పాత సీసాలో కొత్త సారా విధంగా ఉందని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్యుల సమస్యలు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హడాహుడి అంతా ప్రజలు గమనిస్తున్నారని గంటా నూకరాజు అన్నారు.

## ఓటమి భయంతోనే యాగాలు



రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని ఐపాక్ సర్వే వాళ్లు చెప్పడం, సొంత పార్టీలోనే తిరుగుబాటు రావడంతో జగన్ కు భయం పట్టుకుందని యాగాలు, హోమాలు చేస్తున్నారని పామర్రు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి వర్ల కుమార్ రాజా విమర్శించారు. గురువారం పామర్రులో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సొంత డబ్బుతో ఎన్ని యాగాలు హోమాలు చేసుకోవచ్చు కానీ స్వార్థ ప్రయోజనంతో కోసం ప్రజా ధనాన్ని వినియోగించడం ఎంతవరకు సబబు అని సూటిగా ప్రశ్నించారు.

## ఎఫ్ ఎన్ ఓ లకు తక్షణమే జీతాలు ఇవ్వాలి: సామకోటి



శ్రీ సత్య సాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి జిల్లా మున్సిపల్ కేంద్రంలో సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్. ఎన్. ఓ లకు తక్షణమే జీతాలు విడుదల చేయాలని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ గురువారం పత్రికా ముఖంగా ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల పట్ల అధికారంలోకి వచ్చిన నాటి నుండి కక్షపూరిత దూరంతో వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని, సమస్యలు పరిష్కరించకుండా జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు సమస్యలు కనిపించడం లేదా అని చెప్పి తీవ్రంగా ప్రశ్నించారు, ఇప్పటికైనా వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి జీతాలు లేక విలవిలలాడుతున్నారని ఇప్పటికైనా ఉద్యోగులకు తక్షణమే జీతాలు మంజూరు చేయాలన్నారు చేయని యెడల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ధర్నాలు చేయడానికి అయినా సిద్ధమని ఆయన తెలియజేశారు. అదేవిధంగా పెరిగిన ధరల కనుగుణంగా కనీస వేతనం 20వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.

## దళితపేటకు రోడ్డు నిర్మించాలి



మామిడికుదురు మండలం పాశర్లపూడిలంక పరిధిలోని చింతలమెరక దళితపేటకు రోడ్డును నిర్మించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ అన్నారు. పి. గన్నవరం మండలంలోని పి. గన్నవరంలో గురువారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో దళిత పేటకు రోడ్డును వేయిస్తామని స్థానిక ప్రజా ప్రతినిధి ఇచ్చిన హామీ ఏమైందంటే ప్రశ్నించారు. ఇబ్బందులు పడుతున్న ఆ గ్రామ ప్రజలకు వెంటనే రోడ్డును నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వినుకొండ పట్టణ టిడిపి అధ్యక్షులుగా పఠాన్ ఆయుబ్ ఖాన్ ఎన్నిక

వినుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా పట్టణానికి చెందిన పఠాన్ అయూబ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ. వీ ఆంజనేయులు అధికారికంగా ప్రకటించారు. ఆయుబ్ ఖాన్ తండ్రిగారైన ఖాసింఖాన్ నాడు వినుకొండ సర్పంచిగా 18 సంవత్సరాల పాటు ఏకగ్రీవంగా సర్పంచిగా పనిచేసి వినుకొండ పట్టణ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు.రాజకీయంగా సుదీర్ఘ అనుభవం కలిగి ఎక్కడ అవినీతి మచ్చలేని ఖాసింఖాన్ కుటుంబం నుండి ఆయుబ్ ఖాన్ ని టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పట్టణ పార్టీ బాధ్యతలు అప్పగించిన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీ. వీ. అంజనేయులు కి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## గంజాయిలో ఏపీ మొదటి స్థానం: అయ్యన్న



గంజాయిలో ఏపీ మొదటి స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయని.. సీఎం జగన్ సిగ్గు పడాల్సిన విషయమని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు విమర్శించారు. గంజాయితో యువత నిర్వీర్యం అయిపోతోందన్నారు. పెద్ద ఎత్తున గంజాయి సాగు అవుతుంటే.. పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు పెట్టి పోలీసులు చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఎంత మంది పై చర్యలు తీసుకున్నారని అయ్యన్న ప్రశ్నించారు. ఆంధ్ర పోలీసులు తమ పవర్ చూపించి... గంజాయిని నిర్మూలించాలన్నారు. దేశానికి ఆహారాన్ని అందించిన ఏపీ.. ఇపుడు గంజాయి అందించడం దారుణమని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.



## ఉయ్యూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

ఉయ్యూరు నగర పంచాయతీలో గురువారం పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో పెనమలూరు నియోజక వర్గ టిడిపి ఇంఛార్జి బోడే ప్రసాద్ ఆదేశాలతో క్లస్టర్ ఇంఛార్జి కూనవరెడ్డి వాసు సౌజన్యంతో బూత్ ఇంఛార్జిలు పలిమి భాస్కర్, పులిపాక వెంకటేశ్వరరావుల సహకారంతో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజలకు రాష్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. మరియు స్థానిక ప్రజానీకం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 18 సం, లు, నిండిన ఏ వ్యక్తి అయినా కుటుంబంలో చనిపోతే 2, 00, 000రూ, లు, చంద్రన్న భీమా వెంటనే వచ్చేవని ఇప్పుడున్న వై. సి. పి. ప్రభుత్వం లో కుటుంబ యజమాని చనిపోతే మాత్రమే 1, 00, 000లు ఇస్తున్నారు అవి ఆ డబ్బులు కూడా ప్రభుత్వం వెంటనే విడుదల చేయడం లేదని ఒక్క ఛాన్స్ అన్నాడని ఓట్లు వేశామని మరొకసారి వై. సి. పి. కి ఓట్లు వేసి తప్పు చేయమని, తమ గోడును వెళ్ళబుచ్చుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం పార్టీ నాయకులు, నగర పంచాయతీ మాజీ చైర్మన్లు, కౌన్సిలర్స్, కార్యకర్తలు, అభిమానులు, మరియు స్థానిక ప్రజానీకం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయుట జరిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వైద్యకోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు నీట్‌కు సన్నద్ధం కావాలి. లక్ష్యసాధనపై విద్యార్థులు స్పష్టత కలిగి ఉండాలి. సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. చదువు సంబంధిత విషయాలపై మాత్రమే విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. -ఎన్.రవి, తమిళనాడు గవర్నర్



# ఉద్ధవ్‌కు నైతిక విజయం

**షిండేకు చేదు ఫలితం**

**అధికార మార్పిడిలో గవర్నర్ పాత్ర తప్పు**

**సుప్రీంకోర్టు తీర్పు**



గతేడాది మహారాష్ట్రలో శివసేనలో జరిగిన తిరుగుబాటు అధికార మార్పిడికి దారితీసింది. ఈ విషయంలో గవర్నర్ నిర్వహించిన పాత్రను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. గురువారం ఈ విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి ఊరట లభింపజేసింది. ఏక్ నాథ్ షిండే నియామకం చెల్లదని, అది చట్ట వ్యతిరేకమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పార్టీలో విభేదాలను పార్టీలోనే పరిష్కరించుకోవాలి తప్ప గవర్నర్ జోక్యం తగదని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. అయితే, ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గానికి సహాయపడే నిర్ణయాలను తీసుకున్నందుకు అప్పటి మహారాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ఏక్‌నాథ్ షిండే పదవికి ప్రస్తుతం ముప్పులేకపోయినా సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఉద్ధవ్‌కు నైతిక విజయమని భావించవచ్చు. పార్టీ విభేదాలను ప్రభుత్వంపై రుద్దకూడదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ హిమకోహ్లి, జస్టిస్ పీఎస్ నరసింహతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించింది. అనర్హత నోటీసులను సవాల్ చేస్తూ తొలుత ఏక్‌నాథ్ షిండే సుప్రీంను ఆశ్రయించారు. షిండేతో ప్రమాణ స్వీకారం, బల నిరూపణకు ఆదేశిస్తూ గవర్నర్ చేపట్టిన చర్యను సవాల్ చేస్తూ ఉద్ధవ్ ఠాక్రే సైతం సుప్రీంను ఆశ్రయించారు. 2022 ఆగస్టులో రాజ్యాంగ ధర్మాసనానికి నాటి సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం కేసును బదిలీ చేసింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పొందుపర్చిన అనర్హత అంశాలతో పాటు ఆర్టికల్ 226, ఆర్టికల్ 32 సహా అనేక రాజ్యాంగపరమైన అంశాలపై సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్‌ను తొలగించాలంటూ ఒక పిటిషన్ పెండింగులో ఉండగా, ఆ స్పీకర్ అనర్హత అంశాలపై నిర్ణయం తీసుకోవడం కుదరదని షిండే వర్గం వాదించింది. నబం రెబియా కేసులో సుప్రీంకోర్టు ఇదే విషయాన్ని ఇప్పటికే స్పష్టం చేసింది. సుప్రీంకోర్టులో కేసుపై విచారణ కొనసాగుతుండగానే ఏక్‌నాథ్ షిండే వర్గమే అసలైన శివసేన అంటూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏకనాథ్ షిండే తన ఉద్యోగాన్ని నిలబెట్టుకున్నాడు.

## గోల్డెన్ టెంపుల్ దగ్గర
## వారంలో మూడు పేలుళ్లు

**ఐదుగురు అరెస్టు**



గోల్డెన్ టెంపుల్ సమీపంలో వారంలో మూడోసారి పేలుడు ఘటనలో ఐదుగురిని అరెస్టు చేశారు. బుధవారం రాత్రి ఒంటిగంట సమయంలో గురు రాందాస్ నివాస్ భవనం వెనుక పేలుడు సంభవించింది. ఇక్కడి గోల్డెన్ టెంపుల్ సమీపంలో అర్ధరాత్రి తక్కువ తీవ్రతతో పేలుడు సంభవించిందని, ఒక వారంలో ఇది మూడో సంఘటనని పోలీసులు గురువారం తెలిపారు. ఈ వారంలో జరిగిన పేలుళ్లకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు పంజాబ్ పోలీస్ చీఫ్ తెలిపారు. ఫోరెన్సిక్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. మొత్తం ఆ ప్రాంతాన్ని అదుపులోకి తీసుకుంది.

## సేవలపై నియంత్రణ ఢిల్లీ ప్రభుత్వానిదే!

సేవలపై ఢిల్లీ ప్రభుత్వానికి శాసన, కార్యనిర్వాహక అధికారాలున్నాయని సుప్రీంకోర్టు గురువారం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. అధికార విభజన అంశంపై కేంద్రం వర్సెస్ ఢిల్లీ ప్రభుత్వం కేసులో ఎన్నికైన ప్రభుత్వానికి పరిపాలనపై నియంత్రణ అవసరమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. సేవల విషయంలో నగర ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదని జస్టిస్ అశోక్ భూషణ్ 2019లో ఇచ్చిన తీర్పుతో ఏకీభవించేందుకు నిరాకరించింది. న్యాయమూర్తులు ఎంఆర్ షా, కృష్ణ మురారి, హిమా కోహ్లి, పిఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం ప్రజాస్వామ్యం, సమాఖ్య నిర్మాణం రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలో భాగమని పేర్కొంది. ఢిల్లీలో సేవల నియంత్రణపై కేంద్రం, దేశ రాజధాని ప్రాంత ప్రభుత్వం శాసన, కార్యనిర్వాహక అధికారాల పరిధికి సంబంధించిన చట్టపరమైన సమస్యను విచారించడానికి రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయబడింది.

## ఆ మూడు హార్బర్లలో ఒకటో నెంబర్ హెచ్చరిక జారీ



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పాటు ఉత్తర తమిళనాడు కోస్తా తీరంపై ఆవహించివున్న ఉపరితల ఆవర్తనం కారణంగా అల్పపీడనం ఏర్పడివుంది. ఇది మరింతగా బలపడి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. దీంతో నాగపట్టణం, తూత్తుక్కుడి, పాంబన్ హార్బర్లలో ఒకటో నెంబరు తుఫాను హెచ్చరికను జారీ చేశారు. వాతావరణంలో మార్పుల కారణంగా డెల్టా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదేవిధంగా అధికారుల హెచ్చరిక నేపథ్యంలో నాగపట్టిణం జిల్లాకు చెందిన దాదాపు 20 వేల మంది జాలర్లు సముద్రంలోకి వెళ్ళలేదు. అలాగే, 27 జాలర్ల గ్రామాల్లో జాలర్లకు చెందిన ఆరు వేల ఫైబర్ బోట్లు చేపల వేటకు దూరంగా ఉన్నారు.

## పైలట్ ఐదు రోజుల జన్‌సంఘర్ష్ యాత్ర

అధిష్టానంపై ఒత్తిడి పెంచేందుకు రాజస్థాన్ కాంగ్రెస్ అసమ్మతి నేత సచిన్ పైలట్ ఐదురోజుల జన సంఘర్ష్ యాత్రను గురువారం ప్రారంభించారు. టోంక్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ గెహ్లాట్ రాజస్థాన్‌లోని తన సొంత పార్టీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, మునుపటి బిజెపి పాలనలో అక్రమాస్తుల కేసుల్లో చర్యలు చేపట్టాలని గత నెలలో ఒకరోజు నిరాహారదీక్ష చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కాంగ్రెస్ కేంద్ర నాయకత్వంపై ఒత్తిడి పెంచుతూ, పార్టీ నాయకుడు సచిన్ పైలట్ సమస్యలపై ఐదు రోజుల్లో దాదాపు 125 కి.మీ.లను కవర్ చేస్తూ అజ్మీర్ నుంచి తన 'జన్ సంఘర్ష్ యాత్రను గురువారం ప్రారంభించనున్నారు. రాష్ట్ర రాజధాని వైపు మార్చ్‌ను ప్రారంభించడానికి ముందు పైలట్ గురువారం మధ్యాహ్నం జైపూర్ రోడ్డులోని అశోక్ ఉద్యాన సమీపంలో సభలో ప్రసంగించారు. ఆయన రాత్రి కిషన్‌గఢ్‌లోని తోలమల్ గ్రామంలో బస చేస్తారు.

## 'మనీలాండరింగ్'లో ఎన్‌సీపీ నేతకు ఈడీ సమన్లు

ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ మనీలాండరింగ్ కేసులో ఎన్సీపీ నేత జయంత్ పాటిల్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఐఎల్ అండ్ ఎల్ఎఫ్‌కు రెండు మాజీ ఆడిటర్ సంస్థల్లో బుధవారం ఈడీ సోదాలు నిర్వహించింది. ఇప్పుడు దివాలా తీసిన ఆర్థిక సేవల సంస్థ ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌లో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మహారాష్ట్ర ఎన్‌సిపి నేత, ఎమ్మెల్యే జయంత్ పాటిల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రశ్నించడానికి పిలిచినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

## తమిళనాట మంత్రివర్గ విస్తరణ

తమిళనాడు మంత్రివర్గాన్ని గురువారం పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌కు సన్నిహితుడు ఎ టి.ఆర్.బి.రాజా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆర్.ఎన్.రవి టీఆర్‌బితో ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్‌భవన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) శాసనసభ్యుడు రాజా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.

## యూపీలో అగ్ని ప్రమాదం: ఐదుగురు ఆహుతి



ఉత్తరప్రదేశ్‌లోని ఖుషినగర్ జిల్లాలో జరిగిన అగ్ని ప్రమాదంలో 30 ఏళ్ల వికలాంగ మహిళ, ఆమె నలుగురు పిల్లలు మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేస్తూ, బాధితులకు 4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మంటలు ఒక గుడిసె దగ్ధం కాగా మూడు ఇళ్లకు వ్యాపించాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

నన్ను చంపాలని చూస్తున్నారు. 24 గంటలుగా టాయిలెట్‌కి వెళ్లనివ్వలేదు. మెల్లగా గుండెపోటుకు దారితీసే ఇంజెక్షన్ ఇచ్చారు. నాకు మక్సూద్ చప్రాసికి పట్టిన గతే పడుతుందని భయమేస్తుంది.

– ప్రత్యేక కోర్టు ఎదుట ఇమ్రాన్‌ఖాన్



# తిరుగుబాటా? అంతర్యుద్ధమా?!

### పాక్‌లో అనిశ్చితి
### ఆందోళనలపై ఉక్కుపాదం: ప్రధాని

ఒకవైపు ఎన్నికలు కూడా నిర్వహించలేని దుస్థితిలో ఆర్థిక సంక్షోభం. ప్రతిపక్ష నేత ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ దేశవ్యాప్త ఆందోళనల మధ్య పాకిస్తాన్‌లో అనిశ్చితి పరిస్థితి ఏర్పడింది. ఇక ఆ దేశ రాజకీయ అనిశ్చితి ఎటు దారితీస్తుందో ఊహించలేని పరిస్థితి. 'దేశానికి ముందు ఏమి ఉంది?' అనే కీలక ప్రశ్నను లేవనెత్తింది. నిరసనలు పెరగడం, సైన్యం పాత్ర పరిశీలనలో ఉండటంతో, పాకిస్తాన్ తిరుగుబాటు లేదా సంభావ్య అంతర్యుద్ధ భయాందోళనల మధ్య కొట్టుమిట్టాడుతున్న క్లిష్ట దశలో ఉంది. ఉద్రిక్తతలు పెరిగేకొద్దీ, దేశ భవిష్యత్తు బ్యాలెన్స్‌లో ఉంది. రాజకీయ తిరుగుబాటు హెూరిజోన్‌లో ఉంది. కాగా, మాజీ ప్రధాని, పీటీఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునివ్వడంతో మాజీ విదేశాంగ



మంత్రి, పదవీచ్యుతుడైన ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సన్నిహితుడు షా మెహమూద్ ఖురేషీని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. రాజకీయ గందరగోళం మధ్య కనీసం ఎనిమిది మంది మరణించారు. దేశవ్యాప్తంగా ముందుజాగ్రత్తగా సైన్యాన్ని మోహరించారు. దేశ రాజధాని, మూడు ప్రావిన్సులలో పహారా కొనసాగుతోంది.

ఖురేషీ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ ట్విట్టర్‌లో పంచుకున్న వీడియోలో, సాధారణ దుస్తులు ధరించిన వ్యక్తులు అతన్ని తీసుకెళ్లడం, అతను నిర్బంధించిన ప్రదేశం నుంచి బయలుదేరే ముందు పార్టీ కార్యకర్తలపై చేతులు ఊపడం చూపిస్తోంది. 66 ఏళ్ల ఖురేషీని ఇస్లామాబాద్ పోలీసులు గురువారం తెల్లవారుజామున అరెస్టు చేసి, తెలియని ప్రదేశానికి బదిలీ చేశారని పీటీఐ పేర్కొంది. ఇదిలావుండగా, ఆందోళనకారులతో కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిశ్చయంతో ఉంది. గత రెండు రోజులుగా దేశంలో చెలరేగుతున్న హింసను ప్రస్తావిస్తూ, హింసాకాండను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రధాని షరీఫ్ హెచ్చరించారు.

ఆయన బుధవారం జాతినుద్దేశించి ప్రసంగించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ లాహెూర్ నివాసంపై మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు బుధవారం దాడి చేశారు. అక్కడ పార్క్ చేసిన వాహనాలను తగులబెట్టారని పోలీసులు తెలిపారు. ప్రధాని ఇంట్లోకి పెట్రోల్ బాంబులు కూడా విసిరారు.

# గాజాపై దాడులు: 24 మంది మృతి

### మృతుల్లో రాకెట్ యూనిట్ కమాండర్

ఇజ్రాయెల్ గాజాపై గురువారం తెల్లవారుజామున కూడా వైమానిక దాడులను కొనసాగించింది. ఇందులో కనీసం ఐదుగురు మహిళలు, ఐదుగురు పిల్లలు, అలాగే పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ ఉద్యమానికి చెందిన ముగ్గురు నాయకులు సహా కనీసం 24 మంది పాలస్తీనియన్లు మరణించారు.

గురువారం తెల్లవారుజామున గాజా దక్షిణ ఖాన్ యూనిస్‌లోని ఒక భవనంపై వైమానిక దాడిలో రాకెట్ యూనిట్ కమాండర్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇజ్రాయెల్ దళాలు తెలిపాయి. ఇజ్రాయెల్ దళాలు గాజాలోకి విదేశీ రిపోర్టర్ల ప్రవేశాన్ని పరిమితం చేశాయి. ముట్టడి చేవ తీరప్రాంతంలో ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడిని కవర్ చేయడానికి బీట్ హనౌన్ ల్యాండ్ క్రాసింగ్ ద్వారా గాజా స్ట్రిప్‌లోకి ప్రవేశించకుండా విదేశీ జర్నలిస్టులను అడ్డుకోవడాన్ని పాలస్తీనా జర్నలిస్ట్స్ సిండికేట్ (పీజేఎస్) ఖండించింది. పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా చేపడుతున్న



నిరంతర నేరాలను కప్పిపుచ్చేందుకే బుధవారం విదేశీ విలేకరులను నిషేధించారని ఇజ్రాయెల్ దళాలను పీజేఎస్ దుయ్యబట్టింది. ఇజ్రాయెల్‌పై దాడులకు హతమైన పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ కమాండర్ కారణమని ఇజ్రాయెల్ దళాలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్‌పై ఇటీవలి రాకెట్ల దాడికి ఈ ఇస్లామిక్ జిహాదీనే కారణమని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఇజ్రాయెల్ సైన్యం ప్రకారం, గాజా ముట్టడిలో ఉన్న కోస్టల్ ఎన్‌క్లేవ్‌లో ఇప్పటివరకు 100 కంటే ఎక్కువ లక్ష్యాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేసింది.

## 'వేధింపుల' తీర్పుపై ట్రంప్ జోకులు



లైంగిక వేధింపుల కేసులో తన ప్రమేయాన్ని నిర్ధారిస్తూ న్యాయస్థానం తీర్పును అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోకులు పేల్చారు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల కోసం తన మొదటి టెలివిజన్ టౌన్ హాల్ సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్నారు. 2021లో జరిగిన హింసను తక్కువ చేసి ఒక మహిళను పదేపదే అవమానించే విధంగా ప్రసంగించారు. తనపై లైంగిక వేధింపులు చేశారంటూ రచయిత ఇ జీన్ కారోల్‌ను గురించి అవమానకరంగా వ్యాఖ్యానించారు.

అతను తన 2020 ఎన్నికల ఓటమి గురించి అబద్ధాలను పునరావృతం చేశాడు. జనవరి 6న యుఎస్ కాపిటల్‌పై జరిగిన దాడిలో పాల్గొన్నందుకు దోషిగా ఉన్న తన మద్దతుదారుల్లో చాలా మందికి క్షమాపణ వచ్చేలా చేస్తానని, అతని సీఎన్ఎన్ మోడరేటర్ కైట్లాన్ కాలిన్స్‌ను 'దుష్ట వ్యక్తి' అని పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో మళ్లీ గెలిస్తే కాపిటల్‌పై దాడికి బాధ్యులైన వారిలో చాలామందిని క్షమించేందుకే తాను మొగ్గుచూపుతానని చెప్పారు. 2020 ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని వారు భావించారని, తనపై ఉన్న ప్రేమతోనే ఈ దాడికి పాల్పడ్డారని ఆయన అన్నారు.

## రుణ పరిమితి తేలకపోతే మాంద్యంలోకి: బైడెన్



రిపబ్లికన్లు రుణ పరిమితిని పెంచడానికి అంగీకరించకపోతే అమెరికా మాంద్యంలోకి వస్తుందని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ హెచ్చరిందారు. ముంచుకొస్తున్న 31.4 ట్రిలియన్ డాలర్ల పరిమితి దేశ ఆర్థిక వ్యవస్థ కచ్చితంగా మాంద్యంలోకి జారిపోతుందని ఆయన చెప్పారు. ఫలితంగా ఆ ప్రభావం మిలియన్ల ఉద్యోగాలపై పడుతుందని అన్నారు. బుధవారం న్యూయార్క్‌లోని స్వింగ్ జిల్లాలో ప్రచార ప్రసంగంలో, రుణ పరిమితిని పెంచడానికి బదులుగా 'వినాశకరమైన వ్యయ కోతలను డిమాండ్ చేయడం ద్వారా రిపబ్లికన్లు ఆర్థిక వ్యవస్థను తాకట్టు పెట్టారని బైడెన్ ఆరోపించారు. ఆర్థిక సంక్షోభంపై మీనమేషాలు లెక్కించేందుకు ఇది తగిన సమయం కాదని చెప్పారు. యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ జూన్ 1 నాటికి దాని బిల్లులు తేల్చి చెప్పింది.

## ఎర్డోగన్‌కు లిట్మస్ టెస్ట్!

### 14న టర్కీలో ఎన్నికలు

టర్కీ అధ్యక్ష, పార్లమెంటరీ ఎన్నికల్లో ఓటు వేయడానికి మిలియన్ల మంది వచ్చే వారం ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇది దేశ నాయకుడిగా అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ 20-సంవత్సరాల పాలనకు లిట్మస్ టెస్ట్ కానుంది. ఆర్థిక సంక్షోభం ఎర్డోగన్‌ను సవాలుచేస్తోంది. అయితే, జస్టిస్ అండ్ డెవలప్‌మెంట్ పార్టీపై ప్రజలు అత్యంత విశ్వాసాలు కలిగివున్నారని, ప్రత్యర్థుల ఓటమి ఖాయమని ఆయన మద్దతుదారులు విశ్వసిస్తున్నారు. టర్కీలో ప్రతి ఐదేళ్లకు ఒకే రోజు రాష్ట్రపతి, పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయి. ఈ ఏడాది, ముందుగా జూన్ 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా ఎన్నికలు ముందుకు జరిగాయి. 2018 జూలైలో టర్కీ పార్లమెంటరీ వ్యవస్థ నుంచి అధ్యక్ష వ్యవస్థకు మారింది. కొత్త విధానంలో ఓటర్లు నేరుగా అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ప్రధానమంత్రి పాత్ర రద్దయింది. ఒక అభ్యర్థి గెలవాలంటే అధ్యక్ష ఎన్నికల్లో సగానికి పైగా ఓట్లు కావాలి. అయితే ఎవరూ 50 శాతం మార్కును చేరుకోకపోతే రెండు వారాల తర్వాత రన్ ఆఫ్ ఓటింగ్‌లో మొదటి ఇద్దరు అభ్యర్థులు ముఖాముఖిగా వెళతారు. గ్రాండ్ నేషనల్ అసెంబ్లీలో 600 మంది సభ్యులను కూడా ఓటర్లు ఎన్నుకుంటారు.

## కరాచీ షిప్‌యార్డ్‌లో చైనా జాతీయులపై దాడి

పాకిస్తాన్‌లోని ఓడరేవు నగరం కరాచీలోని ఓడరేవులో పనిచేస్తున్న చైనా జాతీయులపై దాడియత్నం విఫలమైంది. అనుమానాస్పద ఆత్మాహుతి బాంబర్ మరణించగా, భద్రతా బలగాలు గురువారం జరిపిన దాడిని భగ్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. కరాచీలోని పోర్ట్ ఖాసిమ్ షిప్‌యార్డ్‌లో చైనా జాతీయులపై ఆత్మాహుతి దాడికి ఒక అనుమానితుడు ప్లాన్ చేస్తున్నట్లు భద్రతా అధికారులు బుధవారం తెలిసింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వాట్సాప్‌లో పోల్ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఒక ప్రశ్నకు 12 వరకు ఆప్షన్లు ఇవ్వొచ్చు. ఒకే ఆప్షన్ రెండు సార్లు ఇస్తే మాత్రం తీసుకోదని, ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని వాట్సాప్ స్పష్టం చేసింది.

# ల్యాప్‌టాప్ బ్యాటరీ లైఫ్ పెంచుకోండి..

ల్యాప్‌టాప్‌లు వాడేవాళ్లు తరచూ ఛార్జింగ్ సమస్య ఎదుర్కొంటుంటారు. ఎంతసేపు ఛార్జింగ్ పెట్టినా సరే కొద్దిసేపు యూజ్ చేయగానే బ్యాటరీ ఖాళీ అయిపోతుంటుంది. దానికి మనం రెగ్యులర్‌గా చేసే పొరపాట్లు కారణం కావచ్చు. వాటిని సరిచేసుకుని కొన్ని టిప్స్ పాటిస్తే బ్యాటరీ లైఫ్‌ను పెంచుకోవచ్చు. ఆ ట్రిక్స్ ఏంటంటే.. కొంతమంది స్క్రీన్ బ్రైట్‌నెస్‌ను ఎక్కువగా పెడుతుంటారు. దీనివల్ల ఛార్జింగ్ తొందరగా అయిపోతుంటుంది. కాబట్టి ఇంట్లో లేదా ఆఫీసులో ఉన్నప్పుడు బ్రైట్‌నెస్ తక్కువగా పెట్టుకోవాలి. ఓపెన్ డోర్‌లో ఉన్నప్పుడు మాత్రమే బ్రైట్‌నెస్ పెంచుకోవాలి. ఎక్సటర్నల్ కీబోర్డ్, మౌస్, హార్డ్‌వేర్ డ్రైవ్స్, వెబ్ క్యామ్స్ వంటివి ల్యాప్‌టాప్‌తో కనెక్ట్ చేసి వర్క్ చేసుకుంటారు. వీటి కోసం బ్యాటరీ ఎక్కువగా ఖర్చవుతుంది. కాబట్టి వాటితో అవసరం అయిపోయిన వెంటనే రిమూవ్ చేసేయాలి. చాలామంది ల్యాప్‌టాప్‌ను బెడ్‌పై, సోఫాపై కూడా వాడుతుంటారు. అలాంటి సమయంలో ల్యాప్‌టాప్‌కు గాలి తగలక వేడెక్కుతుంది. దీనివల్ల ల్యాప్‌టాప్‌ను నార్మల్ టెంపరేచర్ కోసం తీసుకొచ్చేందుకు ఫ్యాన్స్ ఎక్కువగా తిరుగుతాయి. దీనివల్ల బ్యాటరీపై ప్రభావం పడుతుంది. అందుకే ల్యాప్‌టాప్‌ను కాస్త గాలి తగిలే ప్రదేశాల్లో ఉంచాలి లేదా కూలింగ్ ప్యాడ్స్ వాడాలి. అనవసరమైన సాఫ్ట్‌వేర్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల ల్యాప్‌టాప్‌పై లోడ్ పెరుగుతుంది. పైగా అవి బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతుండటం వల్ల ఛార్జింగ్ కూడా తొందరగా అయిపోతుంటుంది. కాబట్టి అనవసరమైన సాఫ్ట్‌వేర్స్‌ను అన్‌ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అరుదుగా ఉపయోగించే యాప్స్‌ను కూడా డిసేబుల్ చేసుకోవాలి. అవసరం ఉన్నా, లేకున్నా చాలామంది వైఫై, బ్లూటూత్ వంటి కనెక్టివిటీ ఫీచర్స్‌ను ఆన్‌లోనే ఉంచేస్తుంటారు. దీనివల్ల కూడా ఛార్జింగ్ తొందరగా అయిపోతుంటుంది. కాబట్టి పని అయిపోగానే ఆ ఫీచర్స్‌ను ఆఫ్ చేయాలి. కొంతమంది బ్యాటరీ పూర్తిగా అయిపోయే వరకు వాడతారు. మరికొందరు ఛార్జర్ కనెక్ట్ చేసి ఫుల్ ఛార్జింగ్ అయినా కూడా అలాగే ఉంచేస్తుంటారు. ఈ రెండూ బ్యాటరీ లైఫ్‌ను తగ్గించేస్తాయి. కాబట్టి కనీసం 20 శాతం ఉన్నప్పుడే ల్యాప్‌టాప్‌కు చార్జింగ్ పెట్టాలి. 100 శాతం అయ్యే లోపే రిమూవ్ చేయాలి.



సమాచారం




## ఒకేచోట ఇన్‌స్టా, ఫేస్‌బుక్ సెటింగ్స్!

మెటా కొత్తగా అకౌంట్ సెంటర్‌ను ప్రవేశపెట్టనుంది. వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, సెక్యూరిటీ, యాడ్ ప్రిఫరెన్సుల వంటివన్నీ ఈ సెంటర్‌లోనే ఉంటాయి. దీంతో వివిధ యాప్‌లు వాడేవారికి సెటింగ్స్‌ను మేనేజ్ చేసుకోవటం తేలికవుతుంది. ఉదాహరణకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను అకౌంట్ సెంటర్‌కు జోడించుకున్నారనుకోండి. వాటికి సంబంధించిన యాడ్ టాపిక్ ప్రిఫరెన్సులను తేలికగా నిర్ణయించుకోవచ్చు. అకౌంట్ సెంటర్‌లో మార్చుకుంటే రెండింటికీ వర్తిస్తుంది. కావాలనుకుంటే తమ ఖాతాలను ఈ సెంటర్‌లో వేర్వేరుగానూ ఉంచుకోవచ్చు. ఇందుకోసం అదే అకౌంట్స్ సెంటర్‌కు ఒకటి కన్నా ఎక్కువ ఖాతాలను యాడ్ చేసుకోవాల్సి ఉంటుంది. తమకు ఇష్టం లేని యాడ్స్‌ను తక్కువగా, ఇష్టమైన యాడ్స్‌ను ఎక్కువగా చూసేలా సెటింగ్స్‌ను మార్చుకోవటానికి వీలు కల్పించనుంది.

సమాచారం

# ఫోన్ పోతే డిజిటల్ పేమెంట్ అకౌంట్లను ఎలా బ్లాక్ చేయాలి?



ప్రస్తుతం చాలామంది బ్యాంక్ లావాదేవీలకు కూడా ఫోన్లనే వాడుతున్నారు. రకరకాల యూపీఐ పేమెంట్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని పేమెంట్స్ చేస్తున్నారు. మరి అలాంటి మొబైల్ పోతే పరిస్థితేంటి? ఫోన్ కొట్టేసినవాళ్లు ఆ డిజిటల్ పేమెంట్ యాప్స్‌ను ఉపయోగించి బ్యాంక్ అకౌంట్‌లోని డబ్బులు కొట్టేస్తే దిక్కేంటి? అందుకే మొబైల్ పోయిన వెంటనే ఆ పేమెంట్ యాప్స్ అన్నింటినీ బ్లాక్ చేయడం మంచిది. ఫోనే పోయినప్పుడు వాటిని ఎలా బ్లాక్ చేయాలో చూద్దాం..

**గూగుల్ పే అకౌంట్‌ను బ్లాక్ చేయాలంటే..** వేరే ఏ నంబర్ నుంచి అయినా సరే 1800 419 0157 నంబర్‌కు కాల్ చేయాలి. ఐవీఆర్ ద్వారా కస్టమర్ కేర్ ప్రతినిధితో మాట్లాడేందుకు ఆప్షన్ ఎంచుకోవాలి. అనంతరం కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్‌కు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలు తెలియజేస్తే అకౌంట్ బ్లాక్ చేస్తారు.

**పేటీఎం అకౌంట్ బ్లాక్ చేయాలంటే** 0120 4456456 నంబర్‌కు కాల్ చేసి రిపోర్ట్ లాస్ట్ ఆర్ అన్‌అథరైజ్‌డ్ యూసేజ్ ఆప్షన్ ఎంచుకోవాలి. అనంతరం లాస్ట్ ఫోన్ ఆప్షన్ ఎంచుకుని రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. అప్పుడు పేటీఎం అకౌంట్ బ్లాక్ అవుతుంది. పేటీఎం వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వడం ద్వారా కూడా వివరాలు ఎంటర్ చేసి బ్లాక్ చేయొచ్చు.

**ఫోన్ పే అకౌంట్ బ్లాక్ చేయడం కోసం** 080 68727374/022 68727374 నంబర్‌కు కాల్ చేయాలి. ఆ తర్వాత ఫోన్ పేతో రిజిస్టర్ అయిన మొబైల్ నంబర్, మెయిల్ ఐడీ, బ్యాంక్ అకౌంట్ వివరాలు తెలియజేస్తే అకౌంట్‌ను బ్లాక్ చేస్తారు.

ఇలా ఒక్కొక్క అకౌంట్‌ను బ్లాక్ చేయడం కంటే కూడా ముందుగా.. నెట్‌వర్క్ ప్రొవైడర్‌కు కాల్ చేసి సిమ్ నంబర్ బ్లాక్ చేయడం ఉత్తమం. నంబర్ బ్లాక్ చేయడం ద్వారా ఓటీపీలు రావు కాబట్టి ఫోన్ దొంగిలించిన వాళ్లు డబ్బులు కొట్టేసేందుకు ఛాన్స్ దొరకదు.